ప్రజాదర్బార్
తెలుగు దినపత్రిక
జిల్లా అనుబంధం
శనివారం,ఫిబ్రవరి,14,2026
పేజీలు : 8

## ఉమా చంద్రమౌళీశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి ఏర్పాట్లు

అల్వాల్, ఫిబ్రవరి 13 (ప్రజాదర్బార్): అల్వాల్ పట్టణంలోని ప్రసిద్ధ శ్రీ ఉమా చంద్రమౌళీశ్వర స్వామి దేవాలయంలో ఈ 12 వ తేదీ నుండి 16 వ తేదీ వరకు మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించుటకు అన్ని ఏర్పాటు చేశామని నిర్వాహకులు పెద్ది శ్రీధర్ శర్మ తెలిపారు. శుక్రవారం ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, కుంకుమార్చన రుద్ర హోమము జరిపారు. శనివారం 11 గంటలకు శ్రీ ఉమా చంద్రమౌళీశ్వర స్వామి వారి కళ్యాణం ఉంటుందని భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకుని తరించగలరని నిర్వాహకులు వెల్లడించారు.

# సూర్యాపేట మున్సిపల్ పీఠం కాంగ్రెస్ పార్టీ కైవసం

సూర్యాపేట, ప్రజాదర్బార్: సూర్యాపేట మున్సిపల్ ఎలక్షన్ లో సూర్యాపేట పట్టణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పెద్ద పీఠ వేయడం జరిగింది. శుక్రవారం వెల్లడించిన ఫలితాలలో 48 వార్డులకు గాను కాంగ్రెస్ పార్టీ 31, బిఆర్ఎస్ పార్టీ 11, బిజెపి పార్టీ 1, ఇండిపెండెంట్ 5 వార్డులు కైవసం చేసుకోవడం జరిగింది. సూర్యాపేట మున్సిపాలిటీ వార్డుల వారీగా వివరాలు : 1వ వార్డు: బాణోత్ సైదులు నాయక్ (కాంగ్రెస్) 2వ వార్డు: తన్వీర్ హుస్సేన్ (కాంగ్రెస్), 3వ వార్డు: పడిదల సైదులు (బీఆర్ఎస్), 4వ వార్డు: భూక్యా జ్యోతి (బీఆర్ఎస్), 5వ వార్డు: ధరావత్ విజయ (బీఆర్ఎస్), 6వ వార్డు: చిలుముల సునీల్ రెడ్డి (కాంగ్రెస్), 7వ వార్డు:ఈద ప్రవీ ణ్ (బీఆర్ఎస్), 8వ వార్డు: పోతా రాజు ఇందుశ్రీ (బీఆర్ఎస్), 9వ వార్డు: బండారు మంగమ్మ (కాంగ్రెస్), 10వ వార్డు: వెంకటి శేఖర్ రెడ్డి (కాంగ్రెస్), 11వ వార్డు:యెలుగురి ఇందిర (స్వతంత్ర), 12వ వార్డు: కోడి నాగరాజు (కాంగ్రెస్), 13వ వార్డు: భూక్యా కౌసల్య (కాంగ్రెస్), 14వ వార్డు: గాలి సాయి (బీఆర్ఎస్), 15వ వార్డు: పిల్లల భవాని రమేష్ (కాంగ్రెస్), 16వ వార్డు: షేక్ జహీర్ (కాంగ్రెస్), 17వ వార్డు: బైరాబోయిన శ్రీదేవి (కాంగ్రెస్), 18వ వార్డు: డా' వూర రాంమూర్తి (కాంగ్రెస్), 19వ వార్డు:పిడమర్తి కీర్తి (బీజేపీ), 20వ వార్డు: చెంచాల మణిలత శ్రీనివాస్ (కాంగ్రెస్), 21వ వార్డు: బోలాగని వీణ (కాంగ్రెస్), 22వ వా ర్డు: ఎల్గురి అలివేలు చంటిబాబు (కాంగ్రెస్), 23వ వార్డు: రెబల్ శ్రీను లక్ష్మి (కాంగ్రెస్), 24వ వార్డు: మన్నెం అరుణ మల్లేష్ (స్వతంత్ర), 25వ వార్డు: కోడి శిరీష శివ (స్వతంత్ర), 26వ వార్డు: పోలగాని మాధవి కృష్ణ (కాంగ్రెస్), 27వ వార్డు: చిలువేరు లక్ష్మి కాంతమ్మ (స్వతంత్ర), 28వ వార్డు: సంద్ర విజయ్ కుమార్ (కాంగ్రెస్), 29వ వార్డు: రాపర్తి భవాని (కాంగ్రెస్), 30వ వార్డు: నామ అరుణ (కాంగ్రెస్), 31వ వార్డు: కొండపల్లి దిలీప్ రెడ్డి (కాంగ్రెస్), 32వ వార్డు: కుంభం రాజేందర్ (కాంగ్రెస్), 33వ వార్డు: నాగుల వాసు (కాంగ్రెస్), 34వ వార్డు: తాహెర్ బిన్ మన్సూర్ (బీఆర్ఎస్), 35వ వార్డు: జ్యోతి శ్రీవిద్య (కాంగ్రెస్), 36వ వార్డు: షేక్ మంన్సూర్ బీ (కాంగ్రెస్), 37వ వార్డు: బైరు శైలేందర్ (కాంగ్రెస్), 38వ వార్డు: గుండూరి రమేష్ (స్వతంత్ర), 39వ వార్డు: దంతాల సాయిప్రియ




(బీఆర్ఎస్), 40వ వార్డు: కొనతం రాజేష్ రెడ్డి(కాంగ్రెస్), 41వ వార్డు: ఎండీ షఫీఉల్లా (కాంగ్రెస్), 42వ వార్డు: నాగార్జున (బీఆర్ఎస్), 43వ వార్డు: బత్తుల ఝాన్సీ రమేష్ (బీఆర్ఎస్), 44 వ వార్డు: గుణగంటి హేమ (కాంగ్రెస్), 45వ వార్డు: గుండూరి పావని (బీఆర్ఎస్), 46వ వార్డు: మొరిశెట్టి నివేదిత (కాంగ్రెస్),47వ వార్డు: కుమ్మరి కుంట్ల వేణు (కాంగ్రెస్),48వ వార్డు: వెలుగు వెంకన్న (కాంగ్రెస్).

# నేటి నుడి సిద్దేశ్వర స్వామి దేవస్థానంలో మహా శివరాత్రి మహోత్సవాలు.....

జహీరాబాద్ ఫిబ్రవరి 13 (ప్రజాదర్బార్) పట్టణ పురపాలక పరిధిలో అల్గోల్ రోడ్ శ్రీ సిద్దేశ్వర స్వామి దేవస్థానం మహా శివరాత్రి మహోత్సవం పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం సందర్భంగా సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఈ ఉత్సవాలకు భక్తుల రాకపోకలు భారీగా ఉ ండనున్నాయి. ఫిబ్రవరి 14, శని వారం శిఖర పూజా, ధ్వజారోహణం, మహా గణపతి పూజ, పుణ్యవచనం, గోమాత పూజ, కుంకుమార్చన, శివస్వాముల మహా వడి పూజ, ఇరుముడి కార్యక్రమం నిర్వహించనున్నారు. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేయనున్నారు. ఫిబ్రవరి 15, ఆదివారం మహా శివరాత్రి: సర్వేశ్వరునికి రుద్రాభిషేకం నిర్వహించ బడుతుంది. సమస్త గ్రహదోష నివారణకు, శీఘ్ర మనోవాంఛ ఫలసిద్ధికి, ఐశ్వర్యాల కోసం అఘోర పాశుపత సహిత రుద్రహోమం జరుగుతుంది. సాయంత్రం సుధీర్ ఈవెంట్స్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో భక్తి గీతాలు, మహిళల కోసం దాండియా కోలాట కార్యక్రమం నిర్వహించనున్నారు. లింగోద్భవ సమయంలో స్వామివారికి మహన్యాస పూర్వక రుద్రాభిషేకం భజన కార్యక్రమం జరుగుతుంది. ఫిబ్రవరి 16 సోమవారం ఉదయం స్వామి, అమ్మవార్లకు పంచామృతాభిషేకం, పల్లకి సేవ, అనంతరం పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించనున్నారు. భక్తులకు అన్న మహాప్రసాదం వితరణ చేయనున్నారు. మహా శివరాత్రి మహోత్సవాల సందర్భంగా భక్తుల కోసం విస్తృత స్థాయిలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి శివ రుద్రప్ప తెలిపారు.



## ఐజ మున్సిపల్ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ ప్రభంజనం

అలంపూర్ నియోజకవర్గం ఫిబ్రవరి 13 ప్రజా దర్బార్: తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు సారథ్యం లో.. నాడు అమ లుపరచిన సంక్షేమ పథకాలనే ప్రచార ఆయుధాలుగా మలచుకున్న బిఆర్ఎస్వి జిల్లా ఇంచార్జి కుర్వ పల్లయ్య,ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి,ఎమ్మెల్యే విజయుడు,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు నాగర్ దొడ్డి వెంకట్రాములు నేత్రుత్వం లో అనునిత్యం అయిజ ప్రజలకు, ఓటర్లకు చేరువగా వుంటూ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకై అహర్నిశలు కృషి చేసిన కుర్వ పల్లయ్య శ్రమ అజరామం.బిఆర్ఎస్ పార్టీ గెలుపొందిన నూతన కౌన్సిలర్లకు,అయిజ పట్టణం ప్రజలకు బి ఆర్ ఎస్ వి జిల్లా ఇన్చార్జి కురువ పల్లయ్య.. శుభాకాంక్షలు, కృతజ్ఞతలు తెలియజేశారు.



# 7వ వార్డులో విజయం సాధించిన రామకృష్ణ రెడ్డి



వికారాబాద్ జిల్లాప్రతినిధి, ఫిబ్రవరి13(ప్రజాదర్బార్)వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని 7వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామకృష్ణ రెడ్డి ఘన విజయం సాధించారు.అనంతరం వికారాబాద్ మున్సిపల్ చైర్మన్ చైర్మన్ గడ్డం అనన్య ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ..తన పై నమ్మకంతో నన్ను గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. వార్డును అభివృద్ధి పథంలో నడిపిస్తామని అన్నారు.స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆధ్వర్యంలో వార్డుకు అధిక నిధులు తెస్తామని చెప్పారు.ఓట్లు వేసి గెలిపించిన ప్రజలకు రుణపడి ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లాలయ్య తదితరులు ఉన్నారు.

# గిరిజన హక్కుల సాధనకు గళమెత్తిన సర్వజన వికాస్ మంచ్

## - నేడు మార్లవాయిలో ప్రథమ వార్షికోత్సవం

జైనూర్, ప్రజాదర్బార్ న్యూస్ । ఫిబ్రవరి 13: సర్వజన వికాస్ మంచ్ ప్రథమ వార్షికోత్సవాన్ని ఈ నెల 14న(శనివారం) జైనూర్ మండలంలోని మార్లవాయి గ్రామంలో ఘనంగా నిర్వహించనున్నట్లు సంస్థ అధ్యక్షుడు పార్వంది అనిల్ కుమార్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ గిరిజనుల హక్కుల పరిరక్షణ,గిరిజన భూముల రక్షణ,భూ ఆక్రమణల నివారణే సంస్థ ప్రధాన లక్ష్యాలని స్పష్టం చేశారు. గిరిజన సమాజానికి న్యాయం కల్పించడమే లక్ష్యంగా నిరంతరం పోరాటాలు,అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ వార్షికోత్సవానికి తమిళనాడు నుంచి అడ్వకేట్ రాఘవేంద్ర, కర్ణాటక నుంచి శివమూర్తి, బంగ్లీ ముఖ్య అతిథులుగా హాజరై గిరిజన హక్కులు, చట్టపరమైన రక్షణ అంశాలపై ప్రసంగించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎస్సి,ఎస్టి అత్యాచార నివారణ చట్టం--1989, పెసా చట్టం--1996 అమలుపై విస్తృత అవగాహన కల్పించనున్నారు. గ్రామ సభల అధికారాల బలోపేతం,గిరిజన ప్రాంతాల్లో స్వయం పాలన పరిరక్షణ వంటి కీలక అంశాలపై చర్చలు జరగనున్నాయి.అదేవిధంగా నూతనంగా ఎన్నికైన సర్పంచులకు వారి హక్కులు,బాధ్యతలు, చట్టాలపై ప్రత్యేక అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు వెల్లడించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విద్యార్థులు, యువత, మహిళలు, సామాజిక కార్యకర్తలు, ఆదివాసి సంఘు నాయకులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. ఈ విషయాన్ని మార్లవాయి సర్పంచ్ కనక ప్రతిభ విలేకరుల సమావేశంలో తెలియజేశారు.



# ఘనంగా సద్గురు పూలాజీ బాబా ధ్యాన కేంద్రం 24వ వార్షికోత్సవం

జైనూర్, సిర్పూర్ (యు), ప్రజా దర్బార్ న్యూస్ । ఫిబ్రవరి 13: సిర్పూర్ (యు) మండలం పంగిడి గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ సద్గురు పూలాజీ బాబా ధ్యాన కేంద్రం 24వ వార్షికోత్సవ వేడుకలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సద్గురు పూలాజీ బాబా తనయుడు, పట్నపూర్ సిద్దేశ్వర సంస్థాన్ అధ్యక్షుడు ఇంగ్లే కేశవ్ రావు దాదా,వెడ్మ జైవంతరావు మహారాజ్ ముఖ్య అతిథులుగా హాజరై జెండా ఆవిష్కరణ చేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం బాబా చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.సభలో వారు మాట్లాడుతూ ధ్యానం ద్వారా మనస్సుకు శాంతి,జీవనంలో సానుకూల మార్పులు సాధ్యమవుతాయని తెలిపారు. కేశవ్ రావు దాదా మాట్లాడుతూ బాబా చూపిన ఆధ్యాత్మిక మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంస్థాన్ అధ్యక్షుడు టార్పె రఘునాథ్,కమిటి సభ్యులు విశ్వంబర్, ఆత్రం భగవంత్ రావు,బొడికే శ్యాంరావు, బొంథింగ్ శ్యాంరావు, జనార్ధన్,గంగాధర్, దేశముఖే మారుతి,దుర్కే సుభాష్,తదితరులు పాల్గొన్నారు.



# కల్వకుర్తి మున్సిపాలిటీలో బలం పెంచుకున్న భాజపా

కల్వకుర్తి ఫిబ్రవరి 13 (ప్రజాదర్బార్ ) :కల్వకుర్తి ము న్సిపాలిటీలో బిజెపి 5 వార్డులు గెలవడంతో బిజెపి నాయకులలో నూతన ఉత్సాహం నెలకొంది. గ్రామపంచాయతీ నుంచి కల్వకుర్తి గ్రామపంచాయతీ నుండి నగర పంచాయతీగా ఏర్పడిన తర్వాత జరిగిన ఎన్నికలలో బిజెపి నుంచి ఆ పార్టీ నాయకులు మొగిలి దుర్గాప్రసాద్ భార్య పార్వతి, పెద్దారి విజయ్ కౌన్సిలర్ లుగా గెలుపొందారు. గత మున్సిపల్ ఎన్నికలలో బిజెపి నుంచి 12వ వార్డు అభ్యర్థిగా నీరు కంటి మంజుల రాఘవేందర్ గౌడ్ ఒక్కరు మాత్రమే గెలుపొందారు. గత ఏడాది రియల్ ఎస్టేట్ వ్యాపారి, రెడ్డి సామాజిక వర్గానికి చెందిన గుర్రాల రాంభూపాల్ రెడ్డి బిజెపిలో చేరి తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు. గుర్రాల రాంభూపాల్ రెడ్డి బిజెపిలో చేరినప్పటి నుంచి కల్వకుర్తి పట్టణవ్యాప్తంగా బిజెపి నాయకులలో, కార్యకర్తలలో ఉత్సాహం, ఆత్మవిశ్వాసం గణనీయంగా పెరిగింది. ఏడాదిన్నర కాలంగా కల్వకుర్తి పట్టణంలో పార్టీ తరపున పలు కార్యక్రమాలను నిర్వహిస్తూ గుర్రాల రాంభూపాల్ రెడ్డి కల్వకుర్తి పట్టణ ప్రజలను ఆకట్టుకున్నారు. తొలిసారిగా కల్వకుర్తి పట్టణంలో జరిగిన మున్సిపల్ 2026 ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ నుండి 21 వార్డులలో అభ్యర్థులను నిలబెట్టారు. తొలిసారిగా బిజెపి తరపున చైర్మన్ అభ్యర్థిగా గుర్రాల జ్యోతి రాంభూపాల్ రెడ్డి ని ప్రకటించి బిజెపి నాయకులు ఎన్నికలకు వెళ్లారు. జనరల్ స్థానాలైన ఒకటి 1, 12 స్థానాలలో ఒకటవ స్థానం నుండి వరికుప్పల శ్రీరాములు గెలుపొందగా, 12వ వార్డు నుండి గుర్రాల జ్యోతి రాంభూపాల్ రెడ్డి విజయం సాధించారు. రెండవ వార్డ్ ఎస్టి రిజర్వ్ నుండి బిజెపి అభ్యర్థి రేణుక, 11వ వార్డు ఎస్సి రిజర్వ్ వార్డ్ నుండి రామకృష్ణ, 13వ వార్డు బీసీ జనరల్ నుండి బిజెపి సీనియర్ నాయకులు బోడ నరసింహ గెలుపొందడంతో పార్టీ శ్రేణులు ఆనందోత్సాహాలలో మునిగిపోయారు. కల్వకుర్తి మున్సిపాలిటీలో రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీ అయిన బిఆర్ఎస్ ను వెనక్కి నెట్టి ప్రధాన ప్రతిపక్షంగా బిజెపి అవతరించడంతో కార్యకర్తల్లో, నాయకులలో నూతన ఉత్సాహం నెలకొంది. గతంలో కల్వకుర్తిలో కొన్ని వా ర్డులకే పరిమితమైన బిజెపి పార్టీ గుర్రాల రాంభూపాల్ రెడ్డి చేరికతో కల్వకుర్తి పట్టణ వ్యాప్తంగా అన్ని వర్గాలలో ఆదరణను సాధించిందని పార్టీ నాయకులు పేర్కొంటున్నారు. ప్రత్యక్ష ఎన్నికలలో పోటీచేసిన తొలిసారి గుర్రాల జ్యోతి రాంభూపాల్ రెడ్డి విజయం సాధించడం పలువురు బిజెపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. కల్వకుర్తి మున్సిపాలిటీలో ప్రతిపక్ష పార్టీగా తన వంతు బాధ్యతను సక్రమంగా నిర్వర్తించి, కేంద్ర ప్రభుత్వం ద్వారా మున్సిపాలిటీకి అందుతున్న నిధులను, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు సవివరంగా తెలియ చెబితే రాబోయే మున్సిపల్ ఎలక్షన్లలో కల్వకుర్తిపై బీజేపీ జెండా ఎగరడం ఖాయమని బిజెపి శ్రేణులు పేర్కొంటున్నాయి.



# తిరుమలగిరి మున్సిపాలిటీ చైర్మన్ పీఠం కైవసం చేసుకున్న బిఆర్ఎస్

## సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మున్సిపాలిటి గెలుపొందిన అభ్యర్థులు

ప్రజా దర్బార్ /తిరుమలగిరి ఫిబ్రవరి 13:తిరుమలగిరి మున్సిపల్ ఎన్నికల్లో 15 వార్డులకు గాను 10 వార్డులు కైవసం చేసుకుని టిఆర్ఎస్ మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని దక్కించుకుంది 05 వార్డులు గెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మ్యాజిక్ ఫిగర్ దాటలేకపోయింది ఎన్నికల ప్రకటన నాటు నుండి టిఆర్ఎస్ ముందడుగు వేసింది చైర్మన్ అభ్యర్థిని ముందుగానే ప్రకటించి వార్డు స్థాయిలో సమన్వ యం చేస్తూ వ్యూహాత్మకంగా ప్రచారాన్ని నడిపింది గ్రా మీణ శైలిలో ఇంటింటికి చేరి ఓటర్లను ఆకట్టుకోవడంలో విజయం సాధించింది చైర్మన్ పీఠం మాదే అన్న నినాదంతో ప్రారంభించిన ప్రచా రం ఫలితాల రూపంలో నిజమైంది మొత్తం ఫలితాల్లో టిఆర్ఎస్ పది స్థానాలు గెలుచుకొని మున్సిపల్ చైర్మన్ పీఠం దక్కించుకునే దిశగా అడుగులు వేస్తుండగా కాంగ్రెస్ పార్టీ ఐదు స్థానాల తో ప్రతిపక్షంగా నిలిచింది దీంతో తిరుమలగిరి మున్సిపాలిటీలో టిఆర్ఎస్ విజయం పార్టీ శ్రేణు లలో ఉత్సాహాన్ని నింపింది. ఇక కాంగ్రెస్ పార్టీ విష యంలో మాత్రం వ్యూహాత్మక లోపాలు ప్రతి కూలం గా మారినట్లు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడు తున్నారు అభ్యర్థుల ఎంపికలు ఆలస్యం బి ఫారం జారీ విషయంలో తడబాటు ముఖ్యంగా చైర్మన్ అభ్యర్థిని ముందుగానే ప్రకటించకపోవడం పార్టీకి నష్టమైందని రాజకీయ మేధావులు విశ్లేషిస్తున్నారు అంతర్గత సమన్వయ లోపం కూడా ప్రభావం చూపిందని చెబుతున్నారు తిరుమలగిరి రాజకీయాల్లో టిఆర్ఎస్ వ్యూహం పలించగా కాంగ్రెస్ పార్టీకి ఆత్మ పరిశీలన అవసరమని స్థానిక వర్గాలు అభిప్రాయపడుతున్నాయి మొత్తం 15 వార్డులకు జరిగిన ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి స్పష్టమైన ఆధిక్యతను సాధించింది 10 వార్డులను గెలుచుకొని మునిసిపాలిటీపై తన ఆధిపత్యాన్ని చాటుకుంది. వార్డుల వారిగా విజేతలు.... 1వ వార్డు పనికర లక్ష్మి( బిఆర్ఎస్)76 విజయం 2.వ వార్డు జక్కుల రమేష్( టిఆర్ఎస్)74 విజయం3.వ వార్డు కారుపోతుల సోమలక్ష్మి( టిఆర్ఎస్) 88 విజయం 4.వవార్డు బత్తుల శకుంతల (టిఆర్ఎస్ )98 విజయం వార్డు తిరుమణి యాదగిరి (కాంగ్రెస్ 83 విజయం 6.వ వార్డు కేసుడి కవిత( కాంగ్రెస్ 89) విజయం. 7వ వార్డు బత్తుల శ్రీనివాస్ (కాంగ్రెస్) 78 విజయం. 8.వ వార్డ్ చిలుక వెన్నెల (కాంగ్రెస్ )73 విజయం. 9. వ వార్డు కన్నెబోయిన మల్లయ్య (కాంగ్రెస్) 123 విజయం10వ వార్డు భూక్య యాకూబ్ నాయక్ (బిఆర్ఎస్ )02 విజయం11వ వార్డు ఏమోసు గోవిందమ్మ( టిఆర్ఎస్ )321 విజయం 12వ వార్డు కందుకూరి గీత ( టిఆర్ఎస్) 150 విజయం 13వ వార్డు సంకేపల్లి జ్యోతి ( బిఆర్ఎస్ )67 విజయం14వ వార్డు సంకేపల్లి రఘునందన్ రెడ్డి (బిఆర్ఎస్) 128 విజయం15వ వార్డు పత్తేపురం త్రిశూల్ (బిఆర్ఎస్) 195 ఓట్లతో విజయం సాధించారు



# జగిత్యాల మున్సిపాలిటీ ఫలితాలు

## --మొత్తం 50 వార్డ్ల కౌంటింగ్ పూర్తి

జగిత్యాల, ఫిబ్రవరి 13, (ప్రజాదర్బార్) జగిత్యాల మునిసిపాలిటీ లో 11 ఫిబ్రవరి 2026 బుధవారం రోజున జరిగిన మునిసిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్23 బీజేపీ6, బిఆర్ఎస్ 4, యంఐయం 2, స్వాతంత్రులు15మంది అభ్యర్థులుగెలుపొందారు గెలిచిన వార్డు అభ్యర్థులు 1వార్డు చెట్టే గంగాధర్ – ఇండిపెండెంట్ 2 వార్డు దయాల చంద్రకళ శంకర్ – ఇండిపెండెంట్ 3వ వార్డు రాగుల ప్రదీప్ కాంగ్రెస్ 4వ వార్డు క్యాదాసు నవీన్ – కాంగ్రెస్ 5 వ వార్డు వేముల శ్రీనివాస్ –బీజేపీ 6వ వార్డు చీటి లక్ష్మి నారాయణ ఇండిపెండెంట్ 7 వ వార్డు కోరుకంటి రాము – బీఆర్ఎస్ 8వ వార్డు తోట హరీష్ – బిఆర్ఎస్ 9 వ వార్డు వారణాసి మల్లవ్వ ఇండిపెండెంట్10 వ వార్డు చాంద్ పాషా – కాంగ్రెస్ 11వ వార్డు దేవేందర్ నాయక్ – బిఆర్ఎస్ 12 వ వార్డు ప్రశాంత్ రావు కాంగ్రెస్13 వవార్డు సిరికొండ వరలక్ష్మీ – ఇండిపెండెంట్ బీజేపీ రెబల్14వ వార్డు బొల్లారపు స్వప్న – ఇండిపెండెంట్15 వ వార్డు సరిత కాంగ్రెస్ 16 వ వార్డు దుమాల రాజ్ కుమార్ – కాంగ్రెస్ 17 వ వార్డు ఖాజా కమాలుద్దీన్ – కాంగ్రెస్ 18 వ వార్డు కూతురు శేఖర్ – కాంగ్రెస్ 19 వ వార్డు ఏనుగుల లావణ్య – ఇండిపెండెంట్ 20 వ వార్డు కూతురు రాజేష్ – కాంగ్రెస్ 21వ వార్డ్ సిరికొండ పద్మ – కాంగ్రెస్ 22వ వార్డ్ అరవ లక్ష్మి – ఇండిపెండెంట్ 23 వ వార్డ్ మమత రెడ్డి – ఇండిపెండెంట్




24 వ వార్డ్ పవిత్ర ఇండిపెండెంట్ 25 వ వార్డ్ సామల్ల జమున –ఇండిపెండెంట్ 26 వ వార్డ్ పులి రమ(శ్రీధర్) – ఇండిపెండెంట్ బీజేపీ రెబల్ 27 వ వార్డ్ గంగ లక్ష్మి కాంగ్రెస్ 28 వ వార్డ్ బైర్నేని భాగ్య – ఇండిపెండెంట్ 29వ వార్డ్ తోపారపు లావణ్య రజనీకాంత్ – కాంగ్రెస్ 30 వ వార్డ్ షాహినా బేగం కాంగ్రెస్ 31వ వార్డ్ రాజీయోద్దీన్ – యం మై యం, 32వ వార్డ్ బడుగు పద్మ రాజేందర్ – కాంగ్రెస్ 33 వ వార్డ్ సుజాత కాంగ్రెస్ 34 వ వార్డ్ అయూబ్ ఖాన్ –యం మై యం, 35 వ వార్డ్ జీనత్ పర్వీన్ మున్నా – ఇండిపెండెంట్ 36 వ వార్డ్ కోరే జయ కాంగ్రెస్ 37 వ వార్డ్ కొక్కు అనిత – బిజెపి 38వ వార్డ్ పిట్ట ధర్మరాజు – కాంగ్రెస్ 39 వ వార్డ్ బోల్సని శ్రీనివాస్– కాంగ్రెస్ 40 వ వర్ఫ్ అడువాల జ్యోతి – కాంగ్రెస్ 41వ వార్డ్ గుండరపు సాయి కిరణ్ – కాంగ్రెస్ 42వ వార్డ్ నిమ్మల నాగరాజు బీజేపీ 43 వ వార్డ్ సమీండ్ల వాణి – కాంగ్రెస్ 44 వ వార్డ్ ఆవారి పవిత్ర శివ కేసరి బాబు – బీఆర్ఎస్ 45 వ వార్డ్ మానస జ్ఞానేశ్వర్ – బీజేపీ 46 వ వార్డ్ అనీస్ కుతేజ్ – ఇండిపెండెంట్ 47 వ వార్డ్ మొహమ్మద్ వసికుద్దీన్ అన్సారీ – కాంగ్రెస్ 48 వ వార్డ్ కొండ అరుణ –బీజేపీ 49 వ వార్డ్ సిరిపురం శ్రీలత శ్రీనివాస్ – బిజెపి 50వ వార్డ్ మూలస్థం లావణ్య మహేష్ – కాంగ్రెస్ వీరు గెలుపొందారు

## 17వ వార్డు ఓట్ల లెక్కింపుపై సిపిఐ అభ్యర్థి ఆందోళన..

చేవెళ్ల,ఫిబ్రవరి 13(ప్రజాదర్బార్): చేవెళ్ల మున్సిపాలిటీలో 17వ వార్డు ఓట్ల లెక్కింపుపై వివాదం నెలకొంది. సిపిఐ పార్టీ తరపున పోటీ చేసిన సార్ల వెంకటేష్ తనకు అన్యాయం జరిగిందని ఆరోపిస్తూ కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం మున్సిపాలిటీ కార్యాలయం ముందు ఆందోళనకు దిగారు. తనకు వచ్చిన ఓట్లను అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ అభ్యర్థి ఖాతాలో వేసుకున్నారని ఆరోపిస్తూ అధికారులకు ఫిర్యాదు చేశారు.తనకు ప్రజలు గణనీయంగా మద్దతు ఇచ్చారని, అయితే ఫలితాల్లో మాత్రం చాలా తక్కువ ఓట్లు చూపించారని వెంకటేష్ ఆవేదన వ్యక్తం చేశారు. “వార్డులో ప్రజలు తమ ఓట్లు తనకే వేశామని చెబుతుండగా ఫలితాల్లో తక్కువ ఓట్లు ఎలా వచ్చాయో అధికారులు సమగ్రంగా విచారణ చేయాలి” అని ఆయన డిమాండ్ చేశారు. తమకు న్యాయం చేయాలని, ఓట్ల లెక్కింపుపై పూర్తి స్థాయి పరిశీలన చేపట్టాలని కోరారు.మున్సిపాలిటీ కార్యాలయం వద్ద కొద్దిసేపు ఉద్రిక్తత నెలకొనగా, అధికారులు పరిస్థితిని సమీక్షించి ఫిర్యాదును స్వీకరించినట్లు సమాచారం. ఘటనపై అధికారుల స్పందన కోసం ఎదురుచూస్తున్నారు.



# హోరాహోరీగా సాగిన పోటీలో

# మున్సిపల్ పీఠాన్ని దక్కించుకున్న కాంగ్రెస్

## - కాంగ్రెస్‌కు గట్టి పోటీ ఇచ్చిన బిఆర్ఎస్- కాంగ్రెస్ కు 15, బిఆర్ఎస్ కు 11 వార్డులలో విజయం-ఇండిపెండెంట్ , బిజెపి చేరో వార్డులతో పరిమితం

రంగారెడ్డి 13 ఫిబ్రవరి (ప్రజాదర్బార్):– రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలో హోరాహోరీగా సాగిన పోరులో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ పీఠాన్ని దక్కించుకుంది. శుక్రవారం స్టేడియం గ్రౌండ్ లో ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని అధికారులు ఏర్పాటు చేశారు. ఉదయం 8 గంటల నుండి ఓట్లను లెక్కించగా షాద్ నగర్ లో మొత్తం 28 వార్డులో ఉ ఒడంగా మొదటి రౌండ్ లో 14 వార్డులను లెక్కించారు. అందులో భాగంగా కాంగ్రెస్ నుండి 8 మంది అభ్యర్థులు గెలుపొందారు. అదేవిధంగా బిఆర్ఎస్ నుండి 5 మంది అభ్యర్థులు గెలవగా బిజెపి నుండి ఒక అభ్యర్థి గెలిచారు. అనంతరం రెండో రౌండ్ ఓట్లు ప్రారంభించగా కాంగ్రెస్ నుండి 7 మంది అభ్యర్థులు గెలిచారు. అదేవిధంగా బిఆర్ఎస్ నుండి 6 ఆరు మంది అభ్యర్థులు బిఆర్ఎస్ రెబల్ అభ్యర్థి ఒకరు గెలిచారు. కొన్ని వార్డులలో నువ్వా నేనా అన్నట్టుగా కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు బలంగా ఢీకొన్నారు. ఒకానొక సందర్భంలో కాంగ్రెస్ బిఆర్ఎస్ అభ్యర్థులు సమానంగా గెలుచుకున్నారు. ఇండిపెండెంట్ అభ్యర్థి కీలకమనే విధంగా ఓటు పోరు నడిచింది. ఆఖరిలో కాంగ్రెస్ అభ్యర్థులు వరుసగా గెలవగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయాన్ని అందుకొని మున్సిపల్ పీఠాన్ని దక్కించుకున్నారు. 1వ వార్డు గౌస్ జానీ (బిఆర్ఎస్) 2వ వార్డు బచ్చలి నరసింహ (కాంగ్రెస్) 3వ వార్డు నందారం అశోక్ (బిఆర్ఎస్) 4వ వార్డు వాణి పాండు రంగారెడ్డి (బిఆర్ఎస్) 5వ వార్డు శిరీష అనిల్ (కాంగ్రెస్) 6వ వార్డు రాజు నాయక్ (కాంగ్రెస్) 7వ వార్డు కొప్పునూరి ప్రవీణ్ (కాంగ్రెస్) 8వ వార్డు సుధీర్ (బిఆర్ఎస్ రెబల్) 9వ వార్డు ప్యాట అశోక్ (బీజేపీ) 10వ వార్డు శ్రావణి (కాంగ్రెస్) 11వ వార్డు పిల్లి శారదా శేఖర్ (బిఆర్ఎస్) 12వ వార్డు దిలీప్ (కాంగ్రెస్) 13వ వార్డు రిజ్వాన ముబారక్ (కాంగ్రెస్) 14వ వార్డు అందే మోహన్ (కాంగ్రెస్) 15వ వార్డు మరియా బేగం సాదిక్ (కాంగ్రెస్) 16వ వార్డు జయలక్ష్మి కిషోర్ (బిఆర్ఎస్) 17వ వార్డు సర్వర్ పాషా (కాంగ్రెస్) 18వ వార్డు




జాములూరు సంతోషి బాయి (కాంగ్రెస్) 19వ వార్డు అరిఫా బేగం అడ్డు (బిఆర్ఎస్) 20వ వార్డు పినమోనీ గోపాల్ (బిఆర్ఎస్) 21వ వార్డు జిటి వసంత సంతోష్ (బిఆర్ఎస్) 22వ వార్డు నడికుడ అనిత రఘునాథ్ యాదవ్ (బిఆర్ఎస్) 23వ వార్డు బస్వం అప్ప (కాంగ్రెస్) 24వ వార్డు అగ్గనూరు విశ్వం (కాంగ్రెస్) 25వ వార్డు పెంటయ్య (కాంగ్రెస్) 26వ వార్డు శివ (బిఆర్ఎస్) 27వ వార్డు మురళీ మోహన్ (కాంగ్రెస్) 28వ వార్డు లక్ష్మీ ప్రసన్న వేణు (బిఆర్ఎస్) అభ్యర్థులు గెలిచారు.

# ప్రజల సమస్యల పరిష్కారమే నా ప్రధాన లక్ష్యం, బి.ఆర్.ఎస్.ఎల్. పి. విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద..

ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్,ఫిబ్రవరి, 13, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే, బి.ఆర్.ఎస్.ఎల్. పి . విప్. కె.పీ. వివేకానంద్ నిత్యం తన నివాసంలో నిర్వహి స్తున్న ప్రజా దర్బార్ కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి వచ్చిన వివిధ సమస్యలు, వినతులను స్వీక ిరించారు. ఈ సందర్భంగా నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. నీరు, రహదా రులు, పారిశుధ్యం, విద్యుత్, పింఛన్లు, తదితర అంశాలపై వచ్చిన ఫిర్యాదులను శ్రద్ధగా విని, సంబం ధిత అధికారులకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే, నియోజకవర్గ ప్రజలు తమ కుటుంబ, సామాజిక, ధార్మిక మరియు వివిధ శుభకార్యాల ఆహ్వాన పత్రాలను ఎమ్మెల్యే కి అందజేశారు. వాటిని సంతోషంగా స్వీకరించిన ఎమ్మెల్యే , వీలైనంత వరకు కార్యక్రమాల్లో పాల్గొని ప్రజలతో కలిసి ఉంటానని



తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని, ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉ ఒటానని ఎమ్మెల్యే ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, సంక్షేమ సంఘాల సభ్యులు, అభిమానులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## మహిళల పాత్ర అపారం: సూర్య ప్రసాదరాజు

## జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ఎస్పిఆర్ చేయూత ఫౌండేషన్ చైర్మన్

చేవెళ్ల, ఫిబ్రవరి 13 (ప్రజాదర్బార్): సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర అపారమని సూర్య ప్రసాదరాజు పేర్కొన్నారు. జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పిఆర్ చేయూత ఫౌండేషన్ ట్రస్ట్ చైర్మన్‌గా ఆయన మాట్లాడుతూ, 'వినాస్త్రీయ జననం నాస్తి, వినాస్త్రీయ గమనం నాస్తి, వినాస్త్రీయ జీవం నాస్తి, వినాస్త్రీయ సృష్టి ఏవన్నాస్తి' అనే వాక్యంతో మహిళల ప్రాధాన్యాన్ని వివరించారు. కుటుంబం నుంచి దేశ అభివృద్ధి వరకు ప్రతి రంగంలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు.

తల్లిగా, గురువుగా, నాయకురాలిగా సేవాభావంతో ముందుకు సాగే మహిళలు సమాజానికి దిశానిర్దేశం చేస్తున్నారని కొనియాడారు. ప్రస్తుత కాలంలో మహిళలు విద్య, వైద్యం, సాంకేతికత, రాజకీయాలు, వ్యాపారం వంటి విభిన్న రంగాల్లో ప్రతిభ చాటుతూ సమాన హక్కులు సాధిస్తున్నారని తెలిపారు. మహిళలకు విద్య, స్వావలంబన, భద్రత కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని పిలుపునిచ్చారు. మహిళల గౌరవం కాపాడినప్పుడే సమాజం మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. మహిళా సాధికారతకు సమాజంలోని ప్రతి ఒక్కరూ తోడ్పడాలని, కుటుంబం నుంచే సమానత్వం ప్రారంభమవుతుందని సూర్య ప్రసాదరాజు తెలిపారు. ఈ జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా దేశంలోని మహిళలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

## సూర్య దేవాలయంలో ఘనంగా ఏకాదశి కుంకుమ పూజలు.

జగిత్యాల, ఫిబ్రవరి13, ,(ప్రజాదర్భార్)జగిత్యాల పట్టణంలోని చింతకుంట సమీపంలో కోలువై ఉన్న శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి వారి అధ్వర్యంలో 2026 ఫిబ్రవరి13 మాఘ మాసం శుక్ల పక్షం శుక్రవారం ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని, మాతలు పాల్గొని అమ్మవారికిభక్తులచే కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రత్యేక కుంకుమార్చన తో పాటు లలితా సహస్ర నామాల స్థోత్ర పారాయణం చేసారు. పారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు .కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వార ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రం మరియు అమ్మ వారి ప్రసాదం తంబూలం ప్రసాదం ఆలయ పూజారి శ్రీహరి చే ఆశీర్వచనములతో సత్కరించి బహుకరించారు తదనంతరంవిచ్చేసినటు వంటి కొందరు భక్తులు అమ్మ వారికి ముడుపులు కట్టారు ఈ కార్యక్రమము నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వడ్లగట్ట రాజన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ వోడ్నాల శ్రీనివాస్, మహిళా సమితి సభ్యులు వొడ్నాల లత, హర్షణి, నీరజ, రుచిత, గంగవ్వ. అర్చకులు శ్రీ హరి తదితరులు పాల్గొన్నారు.



# మధిర మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం - కాంగ్రెస్ 18, స్వతంత్రులు 3-బీఆర్ఎస్ 1

మధిర ఫిబ్రవరి 13 (ప్రజా దర్బార్) మధిర మున్సిపల్ ఎన్నికల ఫలితాలు శుక్రవారం వెలుపడ్డాయి. మధిర మండలం కాజీ పురం ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాలలో ఏర్పాటుచేసిన ఎన్నికల కౌంటింగ్ కేంద్రంలో ముందుగా పోస్టల్ బ్యాలెట్ ను లెక్కించారు. ఆ తర్వాత ఒకటి నుండి 11 వార్డుల వరకు మొదటి రౌండు, 12 నుండి 22 వరకు రెండో రౌండ్ ఓట్లు లెక్కించి ఫలితాలను ప్రకటించారు. మొత్తం 22 వార్డులు ఉండగా వాటిలో 18 స్థానాల్లో కాంగ్రెస్ విజయం సాధించగా కాంగ్రెస్ మద్దతుతో పోటీ చేసిన టిడిపికి చెందిన ముగ్గురు స్వతంత్ర అభ్యర్థులు గెలుపొందారు. మరొక స్థానంలో బిఆర్ఎస్ విజయం సాధించింది. ఒకటో వార్డు దోర్నాల శిరీష (కాంగ్రెస్) 636 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు 2వ వార్డు బాణావత్ రమణ నాయక్ (కాంగ్రెస్) 204 ఓట్లు 3వ వార్డు నుండి బెజ్జం రాజు (కాంగ్రెస్) 75 ఓట్లు 4వ వార్డు నుండి సామినేని సుజాత (కాంగ్రెస్) 393 ఓట్లు మెజార్టీతో గెలుపొందారు. 5 వ వార్డు నుండి పిల్లి సునీత (కాంగ్రెస్) 431 ఓట్లు 6వ వార్డు నుండి వేమిరెడ్డి లక్ష్మి తులసి (కాంగ్రెస్) 599 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. 7 వ వార్డు నుంచి శీలం నర్సిరెడ్డి (కాంగ్రెస్) 236 ఓట్ల 8వ వార్డు నుండి యన్నం కోటేశ్వరావు (కాంగ్రెస్) 42 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు 9వ వార్డు నుండి ఎర్రం దాసు చారులత (కాంగ్రెస్) 176 ఓట్లు 10వ వార్డు నుండి బోడేపూడి రేవతి (స్వతంత్ర) 170 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. 11వ వార్డు నుండి గద్దల మాధురి (కాంగ్రెస్) 456 ఓట్లు 12 వార్డు నుండి మోదుగు నాగలక్ష్మి (కాంగ్రెస్) 805 అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 13 వ వార్డు నుండి షేక్ రసీద్దున్ (కాంగ్రెస్) 254 ఓట్లు 14వ వార్డు నుండి శ్రీపాలశెట్టి వెంకట్రావు (కాంగ్రెస్) 11 ఓట్లతో అతి తక్కువ మెజార్టీతో విజయం సాధించారు. 15 వ వార్డులో నకిరికంటి రాజేశ్వరి (కాంగ్రెస్) 288 ఓట్లు మెజార్టీతో గెలుపొందారు. 16వ వార్డులో వంకాయలపాటి వెంకట నాగేశ్వరావు (స్వతంత్ర) 119 ఓట్లు 17 వ వార్డులో ములకలపల్లి వినయ్ కుమార్ (స్వతంత్ర) 119 ఓట్లు మెజార్టీతో విజయం సాధించారు. 18వ వార్డులో కోనా ధని కుమార్ (కాంగ్రెస్) 240 ఓట్లు 19వ వార్డులో వైవి అప్పారావు (బీఆర్ఎస్) 192 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 20 వ వార్డులో బొల్లెద్దు విజయ కుమారి (కాంగ్రెస్) 90 ఓట్లు 21వ వార్డులో రంగా రూప (కాంగ్రెస్) 80 ఓట్లు 22 వార్డులో దారా నాగార్జున (కాంగ్రెస్) 386 ఓట్లు మెజార్టీతో గెలుపొందారు.




# కూటమిదే మున్సిపల్ పీఠం.

## -పలించిన బాల్క వ్యూహం.- అభివృద్ధి శూన్యం కాబట్టే ప్రజలు కూటమికి పట్టం కట్టారు. -కూటమిని గెలిపించిన ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు.-సిపిఐ సహకారంతో పట్టణంలో మరింత అభివృద్ధి చేస్తానని బాల్క హామీ.- తెలంగాణ తల్లి విగ్రహణానికి పూల మాలలువేసి విజయోత్స ర్యాలీ.

రామకృష్ణాపూర్, ఫిబ్రవరి13,(ప్రజాదర్బార్) తెలంగాణ రాష్ట్రంలో ఇటీవలజరిగిన రెండవ సాధారణ ఎన్నికలలో శుక్రవారం వెలువడిన గెలుపోటములలో ప్రజలు స్పష్టమైన న్యాయనిర్ణేతలుగా వ్యవహరించి కూటమిని గెలిపించారనీ పట్టణానికి,ప్రజలకు మరింత అభివృద్ధి చేసేలా ప్రజలు మంచి అవకాశం ఇచ్చారని శుక్రవారం చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అన్నారు. క్యాతనపల్లి మున్సిపాలిటీలో జరిగిన మున్సిపల్ ఎన్నికలు నేపథ్యంలో ప్రజలు బిఆర్ఎస్,సిపిఐ కూటమికి పట్టం కట్టారని ఈ సందర్భంగా బిఆర్ఎస్, సిపిఐపార్టీ కూటమి నాయకులు సూపర్ బజార్ చౌరస్తాలోనీ బిఆర్ఎస్ కార్యాలయంనుండి జై తెలంగాణ నినాదాలతో ర్యాలీగా వచ్చి తెలంగాణ తల్లి విగ్రహణానికి పూల మాలలువేసి విజయోత్స ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ...420 హామీలు,6 గ్యారెంటీల మోసపూరిత హామీలతో ప్రజలను మభ్యపెట్టి గద్దెనెక్కి కాంగ్రెస్ ప్రభుత్వం గడిచినరెండున్నరేళ్లలో ప్రజలకు,పట్టణ ప్రగతికి చేసిందేమీలేదని, సింగరేణిలో సింగరేణి కార్మికులు కూడా అన్యాయం జరుగుతున్న కూడా ఇక్కడి నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న కార్మిక మంత్రి ఏ ఒక్కరోజు కార్మికుల సమస్యల గురించి పట్టించుకోలేదని తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. సింగరేణి గుర్తింపు సంఘం ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, సిపిఐ పార్టీ సహకారంతో పట్టణంలో మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. బిఆర్ఎస్,సిపిఐ కూటమికి మద్దతు ఇచ్చిన ప్రజలకు,సహకరించిన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు బాల్కసుమన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేనశంకర్, బిఆర్ఎస్, సిపిఐ, టిబిజికేఎన్, ఎఐటియుసి నాయకులు, కార్యకర్తలు,మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



# మున్సిపల్ ఎన్నికల్లో బృంగి విజయంపై కాంగ్రెస్ నాయకుల అభినందనలు



కల్వకుర్తి ఫిబ్రవరి 13 (ప్రజాదర్బార్ ) కల్వకుర్తి మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించడం పై పలువురు జిల్లా, మండల,కాంగ్రెస్ నేతలు హర్షం వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని విజయం వైపు నడిపించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు బృంగి ఆనంద్ కుమార్ ను కాంగ్రెస్ నాయకులు ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్ర మాలతో ప్రజలు సంతోషంగా ఉన్నందున కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఘన విజయం కట్టబెట్టారని వారు పేర్కొన్నారు. అభ్యర్థుల ఎంపికలను మొదలుకొని, వార్డుల వారీగా ప్రత్యేక దృష్టి పెట్టి కాంగ్రెస్ పార్టీ నాయకులను అందరినీ సమన్వయం చేస్తూ నాయకులను ఒక్క తాటిపై నడిపించి మెజార్టీ దిశగా స్థానాలు కైవసం చేసుకునే విధంగా పావులు కదిపి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించేలా కృషి చేసిన బృంగి ఆనంద్ కుమార్ ను పలువురు కాంగ్రెస్ నేతలు అభినందించారు. 7వ వార్డులో విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ చైర్మన్ అభ్యర్థి బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ కు పలువురు కాంగ్రెస్ నేతలు,కార్యకర్తలు ముందస్తు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఈనెల15వ తేదీ సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు నిర్వహించాలి

నిజాంసాగర్ (జుక్కల్) ఫిబ్రవరి 13, ప్రజాదర్బార్:ఈనెల15వ తేదీ ఆదివారంశ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలని మహమ్మద్ నగర్ మండల ఆల్ ఇండియా బంజారా సేవ సంఘం అధ్యక్షులు రామావత్ గోపిసింగ్ అన్నారు. శుక్రవారం మహమ్మద్ నగర్ మండల కేంద్రంలో బంజారా నాయకులతో కలిసి మాట్లాడారు. శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి సందర్భంగా ప్రతి తండాల్లో జగదంబ, సేవాలాల్ మహారాజ్ మందిరంలో భోగ్ భండార్ కార్యక్రమం ఘనంగా జరుపుకోవాలని గిరిజనులకు సూచించారు. మహమ్మద్ నగర్ మండల కేంద్రంలో 11.30 గంటలకు భోగ్ భండార్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని,ఈ కార్యక్రమాన్ని బంజారా నాయకులు, ప్రజలు హాజరై విజయవంతం చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో బంజారా నాయకులు లోక్య నాయక్, తదితరులు పాల్గొన్నారు

# ముగిసిన పురపోరు...

## ...నిర్మల్ లో కాంగ్రెస్...బైంసాలో స్వతంత్రులు కీలకం...ఖానాపూర్ లో మిశ్రమ ఫలితాలు

నిర్మల్, ఫిబ్రవరి 13(ప్రజాదర్బార్, ప్రతినిధి) పది రోజులుగా ఉత్కంఠ భరితంగా సాగిన పురపోరు ముగిసింది...ఆశించిన ఫలితాలు రాక పోవడం తో అభ్యర్థులు అయోమయం లో పడ్డారు...ఈ నెల 11న ముగిసిన ఎన్నికల నేపథ్యంలో గత రెండు రోజులుగా మున్సిపల్ ఫలితాల కోసం ఉత్కంఠగా ఎదురు చూస్తున్న ప్రజానీకం శుక్రవారం ఫలితాలు వెలువడటంతో ఊపిరి పీల్చుకున్నారు. ఫలితాల అనంతరం నిర్మల్ పీఠాన్ని కాంగ్రెస్ కైవసం చేసుకోగా ఖానాపూర్ లో హంగ్ ఏర్పడింది. భైంసా పీఠాన్ని ఎం ఐ ఎం కైవసం చేసుకునేందుకు 2 సీట్లు తక్కువ కావటంతో ఇండిపెండెంట్లు కీలక పాత్ర పోషించనున్నారు. శుక్రవారం ఉదయమే కలెక్టర్ అభిలాష అభినవ్ సమక్షంలో స్ట్రాంగ్ రూమ్ తెరిచి కౌంటింగ్ కేంద్రాలకు బ్యాలెట్ బాక్స్ లను తరలించారు. రెండు రౌండ్లలో కౌంటింగ్ నిర్వహించారు. తొలుత పోస్టల్ బ్యాలెట్లను లెక్కించారు. ఇందులో బీజేపీ కి 53, కాంగ్రెస్ కు 52, బి ఆర్ ఎస్ కు 7, ఎం ఐ ఎం కు 10 ఓట్లు వచ్చాయి. నిర్మల్ లో తొలి నుంచి బీజేపీ, కాంగ్రెస్ మధ్య పోటీ కొనసాగుతూ వచ్చింది. కాగా భైంసా లో ఎంఐఎం, ఇండిపెండెంట్ల మధ్యే పోటీ కొనసాగింది. కాగా ఫలితాలు ఆసక్తికరంగా వెలువడటం చర్చనీయాంశంగా మారింది. కాంగ్రెస్ నేత శ్రీహరి రావు నివాసం ఉంటున్న వార్డులో అదే పార్టీ అభ్యర్థి అడపా శ్రీకాంత్, బీజేపీ అభ్యర్థి ఖమ్మం సురేందర్ చేతిలో ఓటమి చవి చూసారు. కాగా బీజేపీ ఎంఎల్ఏ మహేశ్వర్ రెడ్డి వార్డులో బీజేపీ అభ్యర్థి సంధ్యారాణి ఓటమి పాలయ్యారు. అలాగే మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి నివాసం ఉంటున్న వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి ఎలుగు



సుధాకర్ పై బీజేపీ అభ్యర్థి వినిషా లక్ష్మీ గెలుపొందారు. బీజేపీ నుంచి రాజీనామా చేసి బి ఆర్ ఎస్ నుండి పోటీ చేసిన అయ్యన్నగారి రాజేందర్ దంపతులు ఓడిపోయారు. బీజేపీ నేతలు రావుల రాంనాథ్ కూతురు రమ్య 13వ వార్డు నుంచి గెలపొం దారు. మరో బీజేపీ నేత సాదం అరవింద్ సతీమణి స్వప్న గెలుపొందారు. సీనియర్ నేత ఒడిసెల శ్రీనివాస్ సతీమణి, ఒడిసెల అర్జున్ తల్లి లక్ష్మీ విజయం సాధించారు. బీజేపీ నేతలు అలివేలు మంగ, మెడిసిమ్మె రాజు కుటుంబ సభ్యులు ఓటమి పాలయ్యారు. కాంగ్రెస్ పక్షాన బరిలో ఉన్న అప్పాల గణేష్ చక్రవర్తి, ఆయన సతీమణి కావ్య గెలుపొందారు. కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు నాందేడపు చిన్ను కుటుంబ సభ్యులు విజయం సాధించారు. ఇదిలా ఉండగా కాంగ్రెస్ పక్షాన తౌహుద్దీన్ రఫ్ఫు, ఆయన సతీమణి ఆయేషా కౌసర్ వరుసగా రెండోసారి విజయం సాధించారు. పార్టీల వారీగా చూస్తే బీజేపీ 14, ఎం ఐ ఎం 2, కాంగ్రెస్ 25, బి ఆర్ఎస్ 1 చొప్పున గెలుపొందాయి. గతంలో కేవలం ఒక స్థానం కైవసం చేసుకున్న బీజేపీ ఈ సారి 14 సీట్లకు ఎదగటం ఆ పార్టీ కి ఉన్న ఆదరణకు నిదర్శనం గా భావిస్తున్నారు. ఖానాపూర్ లో ఫలితాలు హంగ్ కు దారి తీసాయి. తొలి ఫలితాల్లో బీజేపీ, బి ఆర్ ఎస్ చెరో 4 స్థానాలు, కాంగ్రెస్ 3, ఇండిపెండెంట్ 1 స్థానం కైవసం చేసుకున్నారు. ఐతే ఇండిపెండెంట్ అభ్యర్థి సైదా బేగం ఎంఎల్ఏ వెడ్మా బొజ్జు సమక్షంలో కాంగ్రెస్ లో చేరడంతో మూడు ప్రధాన పార్టీలు చెరి 4 స్థానాలు కైవసం చేసుకున్నట్లయింది. దీంతో అధ్యక్ష పీఠం ఏ పార్టీని వరించనుందోనని ఆసక్తిగా చూస్తున్నారు.

# చేవెళ్ల మున్సిపాలిటీ కాంగ్రెస్ కైవసం

## 11 వార్డులతో స్పష్టమైన మెజారిటీ -- చైర్‌పర్సన్ అభ్యర్థి సమత వెంకట్‌రెడ్డికి భారీ ఆధిక్యం

చేవెళ్ల, ఫిబ్రవరి 13(ప్రజాదర్బార్): చేవెళ్ల మున్సిపాలిటీపై కాంగ్రెస్ పార్టీ పట్టు సాధించింది. ముందస్తు అంచనాల ప్రకారమే ఫలితాలు వెలువడగా కాంగ్రెస్ శ్రేణులు సంబురాల్లో మునిగిపోయాయి. మొత్తం 18 వార్డుల్లో కాంగ్రెస్ 11 స్థానాలు గెలుచుకుని మున్సిపాలిటీని కైవసం చేసుకోగా, బీఆర్ఎస్ నాలుగు, బీజేపీ మూడు వార్డుల్లో విజయం సాధించాయి.చైర్‌పర్సన్ అభ్యర్థి దేవర సమత వెంకట్‌రెడ్డి 707 ఓట్ల అత్యధిక మెజారిటీతో గెలుపొందడం ప్రధాన ఆకర్షణగా నిలిచింది. కౌంటింగ్ కేంద్రం నుంచి చేవెళ్ల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం వరకు పార్టీ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించి, ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.మొత్తం 18 వార్డులకు 59 మంది అభ్యర్థులు పోటీ చేశారు. తొలి రౌండ్‌లో కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు చెరో నాలుగు వార్డులు, బీజేపీకి ఒక వార్డు దక్కాయి. తరువాతి రౌండ్లలోనూ పోటీ ఉత్కంఠభరితంగా సాగి చివరకు కాంగ్రెస్ ఆధిక్యం స్పష్టమైంది.వార్డు వారీగా ఫలితాలు:1వ వార్డు -- దూత మల్లేష్ (బీఆర్ఎస్) 253-2వ వార్డు -- దప్పు సువర్ణ చందు (బీఆర్ఎస్) 198-3వ వార్డు -- కరికే మీనాక్షి (బీజేపీ) 217 4వ వార్డు -- బక్కరెడ్డి మాధవి (కాంగ్రెస్) 388 5వ వార్డు -- దేవులపల్లి శ్రీనివాస్ రెడ్డి (బీఆర్ఎస్) 126-6వ వార్డు -- సోలిపురం సుచిత (కాంగ్రెస్) 13-7వ వార్డు -- కుర్వ మంగమ్మ (బీఆర్ఎస్) 147-8వ వార్డు -- దావల్ గారి గోపాల్ రెడ్డి (కాంగ్రెస్) 317-9వ వార్డు -- తాళ్లపల్లి నర్సింహులు (కాంగ్రెస్) 106-10వ వార్డు -- పెద్దోళ్ల దయాకర్ (బీజేపీ) 200-11వ వార్డు -- పైండ్ల మధుసూదన్ రెడ్డి (కాంగ్రెస్) 390-12వ వార్డు -- దేవర మనీషా (కాంగ్రెస్) 13-13వ వార్డు -- రాములు గౌడ్ (కాంగ్రెస్) 411-14వ వార్డు -- మద్దెల శ్రీనివాస్ (కాంగ్రెస్) 78-15వ వార్డు -- బండారి శైలజ ఆగిరెడ్డి (కాంగ్రెస్) 333 16వ వార్డు -- దేవర సమత వెంకట్‌రెడ్డి (కాంగ్రెస్) 707-17వ వార్డు -- మూడవత్ కృష్ణ నాయక్ (కాంగ్రెస్) 374-18వ వార్డు -- కళ్యాణి (కాంగ్రెస్) 93-టపాసుల మోత...

ఫలితాలు వెలువడిన వెంటనే కౌంటింగ్ కేంద్రం పరిసరాల్లో టపాసుల మోత మారు మోగింది. పార్టీ కార్యకర్తలు భారీ ర్యాలీలు నిర్వహించి సంబురాలు జరుపుకున్నారు. అనంతరం చేవెళ్ల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి ఆశీర్వాదాలు తీసుకున్నారు. పార్టీ అధిష్ఠానాన్ని కలిసేందుకు నేతలు, కార్యకర్తలు బస్సులో బయలుదేరారు.



# ప్రతిపక్షాలు నిందలు మోపిన అభివృద్ధికి పట్టం కట్టారు.మత్రి వాకిటి శ్రీహరి.



మక్తల్ ఫిబ్రవరి13 ప్రజా దర్బార్ మక్తల్ రాజకీయాల్లో గెలుపు కోసం నిందలుమొపి పార్లవెంట్లో. రాజ్యనభలో ప్రస్తావించిన మున్సిపాలిటీలోని ప్రజలు నమ్మకుండా అభివృద్ధికి పట్టం కట్టారని నేటి నుండి తనపై అభివృద్ధి చేయాల్సిన బాధ్యత పెరిగిందని. పాడి పరిశ్రమ క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తన ప్రమేయం లేకుండా అనుకోకుండా జరిగిన సంఘటనకు తను బాద్యుడని తనపై నిందలు మోపి ప్రతిపక్షాపార్టిలు గెలవాలన్న వంచన్ను ప్రజలు అర్థం చేసుకొని అభివృద్ధి చేసే వారికే పూర్తి మెజార్టీతో మక్తల్ మున్సిపాలిటీనిపూర్తి వేజార్టితో కాంగ్రెస్కు కట్టబెట్టారని.ఆయన అన్నారు. గత పాతిక సంవత్సరాల్లో ఎప్పుడు జరగని అభివృద్ధి తన హయాములో జరిగిందని. చెప్పిన మాటలను అభివృద్ధి చూస్తున్న కూడా జాతీయ .ప్రాంతీయ పార్టీ నాయకులు హేళనగా నవ్వారని మున్సిపాలిటీ ప్రజలే వారిని ఓడించి నవ్వులపాలు చేశారని ఆయన హెద్ధువా వేశారు. గథ పదేళ్ల పాలనలో తెరాస ప్రభుత్వం వాగ్దానాలతో కాలం వేళ్ళ బుచ్చిందని అభివృద్ధి పనులు లేకపోవడంతో ఆపార్టీలను పక్కకు పెట్టారని ఆయన అన్నారు. మక్తల్ మున్సిపాలిటీలో బిజెపి ఐదేళ్ల పాలనలో అభివృద్ధికి నోచుకోకుండా కాలయా పన చేయడం ప్రజలు గమనించారని అందుకే అభివృద్ధి చేసే వారిని ప్రజలు విశ్వసించారని అందుకు నిదర్శనంగా మక్తల్ మున్సిపాల్టి ఎన్నికలో 15వార్డులో 12 వార్డులను కాంగ్రెస్కు కట్టబెట్టి తెరాస అభ్యర్థులను నామరూపాలు తిరస్కరించ డం వారు దీనిపై సమాధానం చెప్పాలని ఆయన అన్నారు. మక్తల్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని ప్రతి వార్డుల్లో ప్రజలకు మౌలిక వసతులు కల్పించేందుకు గెలిచిన అభ్యర్థులు బాధ్యతలు తీసుకొని పనిచేస్తారని.కాంగ్రెస్ పార్టీని విశ్వసించని వార్డుల్లో కూడా అభివృద్ధి చేస్తామని మక్తల్ పట్టణము .నియోజకవర్గం అభివృద్ధి చేయడమే తన లక్ష్యంగా పెట్టుకొని రేవంత్ రెడ్డిని ఒప్పించి కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసి ఖర్చు చేస్తున్నానని. మున్సిపాలిటీలో. వర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు నిర్మాణ పనులు జరగడంతో ప్రజలు విశ్వసించి మక్తల్ మున్సిపాలిటీని కాంగ్రెస్ పార్టీకి అప్పగిం చారని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధిష్టానం ఉమ్మడి జిల్లాలోని 17 మున్సిపాలిటీలో గెలుపు బాధ్యత తనకు అప్పగించారని అందులో 14 మున్సిపాలిటీలో కాంగ్రెస్కు పూర్తి మెజార్టీ మిగతా మూడు మున్సిపాలిటీలో తమ ఉనికిని చాటుకున్నామని. అభివృద్ధి చేసే నాయకులకే ప్రజలు పట్టం కడతారన్న విషయాన్నికీ మున్సిపాలిటీల గెలుపుకు నిదర్శనమని మంత్రి వాకిడి శ్రీహరి అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీలో గెలిచిన అభ్యర్థులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ చైర్ పర్సన్ కాంగ్రెస్ కైవసం

మరిపెడ ప్రజా దర్బార్ ఫిబ్రవరి 13:-

మరిపెడ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు 9 గెలుపుతో మున్సిపాలిటి పీఠం కైవసం చేసుకున్నారు 15 వార్డులలో గెలుపొందిన విజేతలు వీరే

01వార్డు కాంగ్రెస్ అభ్యర్థి ఇస్లావత్ తిరుపతి 74 ఓట్ల మెజారిటీతో

02 వార్డు బానోత్ భద్రమ్మ 116 ఓట్ల మెజారిటీ

03 వార్డు కాంగ్రెస్ అభ్యర్థి పానుగోతు రాములు 20 ఓట్ల మెజారిటీ

04 వార్డు కాంగ్రెస్ అభ్యర్థి మెరుగు రాములు 58 ఓట్ల మెజారిటీ

05 వార్డు బీఆర్ఎస్ అభ్యర్థి బోడ భాస్కర్ 48 ఓట్ల మెజారిటీ

06 వార్డు కాంగ్రెస్ అభ్యర్థి కాలం సునీత రవీందర్ రెడ్డి 151 ఓట్ల మెజారిటీ

07 వార్డు కాంగ్రెస్ అభ్యర్థి మండం కాంతమ్మ 117 ఓట్లు మెజార్టీ

08 వార్డు కాంగ్రెస్ అభ్యర్థి విసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి 6 ఓట్ల మెజార్టీ

09వార్డు కాంగ్రెస్ అభ్యర్థి గూగులోత్ నీలా లచ్చిరాం 111 ఓట్ల మెజారిటీ

10వార్డు బీఆర్ఎస్ అభ్యర్థి బాదావత్ బేబీ శ్రీ రవి 39 ఓట్ల మెజారిటీ

11వార్డు బీఆర్ఎస్ అభ్యర్థి లావుద్య సత్యవతి రవీందర్ 176 ఓట్ల మెజారిటీ

12వార్డు స్వతంత్ర అభ్యర్థి గంట్ల గౌతంరెడ్డి 252 ఓట్ల మెజారిటీ

13వార్డు బీఆర్ఎస్ అభ్యర్థి గంట్ల సుజాత మహిపాల్ రెడ్డి 68 ఓట్ల మెజారిటీ

14వార్డు కాంగ్రెస్ అభ్యర్థి జాటోత్ సురేష్ 151 ఓట్ల మెజారిటీ

15వార్డు కాంగ్రెస్ అభ్యర్థి లూనావత్ రమేష్ (జియో) 216 ఓట్ల మెజారిటీ లతో గెలుపు



# వేసవి వ్యాధులు.. తీసుకోవాల్సిన జాగ్రత్తలు

వేసవి ఎండలతో అనేక రుగ్మతలు వ్యాపిస్తుండటం సహజం. డీ హైడ్రేషన్ నుంచి ఫుడ్ పాయిజనింగ్ వరకూ కొన్ని వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. చాలా వ్యాధులు వైరస్‌ల వల్ల వస్తాయి. పరిశుభ్రతకు ఎక్కువ శ్రద్ధ వహించాలి. తరచుగా చేతులు, కాళ్లు కడుక్కోవాలి. ప్రయాణం చేసేటప్పుడు హ్యాండ్ శానిటైజర్ ఉపయోగించటం మర్చిపోవద్దు. శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచుకోవటం చాలా అవసరం. వేసవిలో ఎదురయ్యే ఆరోగ్య సమస్యల వివరాలు ఇవిగో వడదెబ్బ (సన్‌స్ట్రోక్) : ఎండలో ఇష్టానుసారంగా తిరిగినా, నీరు తక్కువగా తీసుకున్నా వడదెబ్బ తగిలే ప్రమాదం ఉంది. శరీర ఉష్ణోగ్రత 104 డిగ్రీల కంటే ఎక్కువగా ఉన్నా, అయోమయం, గుండె వేగంగా కొట్టుకోవడం, శ్వాస తీసుకోవటంలో ఇబ్బంది, చెమట పట్టకపోవటం, కాళ్ళూ చేతుల నొప్పులు, శరీరం తిమ్మిరి, వాంతులు, తలనొప్పి, స్పృహకోల్పోవటం వంటివి వడదెబ్బ లక్షణాలు. వడదెబ్బ తగిలిన వ్యక్తి శరీరాన్ని చల్లబర్చాలి. తడిగుడ్డతో శరీరమంతా తుడవాలి. నీళ్లు తాగించి వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్ల టం ఉత్తమం. ఈ సమస్య రాకుండా ఉండాలంటే తీరు ఎక్కువగా తాగాలి. నిమ్మరసం, కొబ్బరినీరు, గ్లూకోజ్ డి వంటివి తీసుకోవాలి. ఇంట్లో ఎలక్ట్రోరల్ ఫౌడర్ లేదా ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉంచుకోండి. అవి అందుబాటులో లేకపోతే చక్కెర, ఉప్పు కలిపిన నీరు తాగండి.

విషాహారం (ఫుడ్‌పాయిజనింగ్) : ఆహారం ద్వారా వ్యాపించే వ్యాధులు వేసవిలో సాధారణం. ఇవి ఎక్కువగా హానికారక బ్యాక్టీరియా, పరాన్నజీవుల వల్ల వస్తాయి. అధిక వేడికారణంగా ఆహారం త్వరగా పాడవుతుంది. అలాంటి ఆహారం తీసుకోవటం వల్ల ఫుడ్ పాయిజనింగ్ అయ్యే ప్రమాదం ఉంటుంది. ఆహారం చెడిపోకుండా చూసుకోవాలంటే బాగా ఉడికించాలి. వండిన ఆహారాన్ని బయట వేడిలో ఉంచినప్పుడు బ్యాక్టీరియా పెరుగుతుంది. ఈ సమస్యను అధిగమించేందుకు తాజా ఆహారాన్ని తినటం ముఖ్యం. మసాలాలతో కూడిన ఆహారాన్ని తగ్గించాలి.

కంటి ఇన్ఫెక్షన్ : ఈ కాలంలో కనిపించే కొన్ని సాధారణ కంటి వ్యాధుల్లో కంటి వాపు, అలెర్జీ, కంజక్టివైటిస్ ఉంటాయి. తగినంత విశ్రాంతి కళ్లకు ఇవ్వాలి. వాటిపై ఒత్తిడి తగ్గించాలి. మీ కళ్ళు, ముఖాన్ని క్రమం తప్పకుండా శుభ్రమైన నీటితో కడగాలి. ఎండలో బయటకు వెళ్తే కళ్లజోడు వాడటం మంచిది. సమస్యలు వస్తే డాక్టరు సిఫారసు మేరకు ఐడ్రాప్స్, మందులు వాడాలి.

చర్మ సమస్యలు : సూర్యుడి అతినీలలోహిత కిరణాలు వల్ల చర్మంలోని కణాలు దెబ్బతింటాయి. ఎండలో ఎక్కువగా తిరిగితే చర్మం కమిలిపోతుంది. అధిక తేమ, వేడి కారణంగా చర్మంపై ఎరుపు దద్దుర్లు, స్వేద గ్రంథులు మూసుకుపోవటం వంటి సమస్యలు ఉత్పన్నమవుతాయి. చెమట వల్ల మచ్చలు, దురద మంట వస్తుంది. చర్మ సమస్యలు రాకుండా ఉండా లంటే వేసవిలో సన్‌స్క్రీన్ లోషన్లు వంటివి కూడా ఉపయోగించొచ్చు. వాడిన దుస్తులను ఉతక్కుండా మళ్లీ వాడకూడదు. చెమట ఎక్కువగా పడుతున్నం దున స్నానం రెండుమూడు సార్లు చేయొచ్చు. శరీరానికి గాలి తగిలేలా వదులైన, చెమట పీల్చే కాటన్ దుస్తులు ధరించటం మేలు.అతిసార : ఎండవేడి కారణంగా ఆహారం త్వరగా పాడైపోతుంది. అలాంటి ఆహారం తీసుకుంటే వేసవిలో విరోచనలు సాధారణం. కలుషిత ఆహారం తినటం, నీరు తాగటం, మద్యపాన అలవాట్లు డయేరియాకు దారితీస్తాయి.

# నాగర్ కర్నూల్ జిల్లాలో హస్తం జోరు మూడు మునిసిపాలిటీలు చైర్ పర్సన్ పదవులను హస్తం కైవసం

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 13 (ప్రజాదర్బార్)నాగర్ కర్నూల్ జిల్లాలో మూడు మునిసిపాలిటీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ హవ్వా నడిచింది. మొన్న జరిగిన ఎలక్షన్లలో ప్రధానపార్టీలైనకాంగ్రెస్,బిఆర్ఎస్ బిజెపి ఇతర పార్టీలు తమ అభ్యర్థుల గెలుపుకై హోరాహోరిన ప్రచారాలు చేసి 11వ తేదీన మున్సిపాలిటీ కి ఎన్నికలు నిర్వహించారు. మునిసిపాలిటీ ఎన్నికల ఫలితాలను శు క్రవారం నాగర్ కర్నూల్, కొల్లాపూర్,కల్వకుర్తి పట్టణాలలో కౌంటింగ్ ను నిర్వహించారు. ఇందులో ఎక్కువ మొత్తంలో కాంగ్రెస్ పార్టీ వార్డులను గెలిపించుకొని నాగర్ కర్నూల్ జిల్లాలోని మూడు మునిసిపాలిటీ చైర్ పర్సన్ పదవిలను కైవసం చేసుకున్నది. బిఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ ల మధ్య గట్టి పోటీ జరిగింది. ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారు. తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవి అయిన తర్వాత ఇవి రెండవ సాధారణ ఎన్నికలు ఇందులో ముఖ్యమంత్రి మార్కు ప్రత్యేకంగా కనిపించింది. ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారని కాంగ్రెస్ పార్టీ నాయకులు ధీమా వ్యక్తం చేశారు. ఏది ఏమైనా నాగర్ కర్నూల్ జిల్లాలోని మూడు మున్సిపాలిటీలకు జరిగిన ఎన్నికలలో అధిక వార్డులను తెలుసుకొని మూడు మునిసిపాలిటీ చైర్ పర్సన్ పదవిలను కాంగ్రెస్ పార్టీ కైవాసం చేసుకుంది. అయితే జిల్లాలోని మూడు మునిసిపాలిటీ లో గెలుపొందిన వారి వివరాలు. నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ లో మొత్తం 24 వార్డుల ఫలితాలు 1వార్డు.బిఆర్ఎస్-473 (అర్జునయ్య) 2 వార్డు.బిఆర్ఎస్-82( పాండు) 3 వార్డు.బిఆర్ఎస్-86( జి కవిత) 4 వార్డు.కాంగ్రెస్-419(జ.వసంత) 5 వార్డు.కాంగ్రెస్-133(నర్సింహా రెడ్డి) 6 వార్డు.కాంగ్రెస్-80(వీ. శ్రీనివాసులు) 7 వార్డు.కాంగ్రెస్-134( అనంత అలివేలమ్మ) 8 వార్డు.కాంగ్రెస్ -300(బాదం రమేష్) 9 వార్డు.కాంగ్రెస్-315(గ్రా.అలివేల) 10 వార్డు.బి ఆర్ ఎస్ -50(జీ.గ్రా. చారి) 11 వార్డు.కాంగ్రెస్-148( ఆసిఫా బేగం) 12 వార్డు.బి.ఆర్. స్-2(వీ.జయ లక్ష్మి నాగేష్)13.వార్డు.బి ఆర్ ఎస్ -138(ఖ. గంగాధర్)4.వార్డు.కాంగ్రెస్-360(నాజీమా) 15.వార్డు కాంగ్రెస్-307( గౌసియా బేగం) 16.వార్డు.కాంగ్రెస్-12(ఖ. సింధు) 17.వార్డు .కాంగ్రెస్-84(గ్రా. రాశ్వరి) 18.వార్డు.కాంగ్రెస్ -195(గ్రా. చంద్రకళ) 19.వార్డు.కాంగ్రెస్-157(ఖ. సునీత) 20.వార్డు.కాంగ్రెస్ -13(పద్మమ్మ) 21.వార్డు.కాంగ్రెస్ -48(గ్రా. శంఖర్) 22.వార్డు.కాంగ్రెస్-240 (ఘా. మాధవి) 23.వార్డు.కాంగ్రెస్-240(ఁ. సునీంద్ర) 24.వార్డు కాంగ్రెస్-310(వీ.ఐ. నిజాం. కల్వకుర్తి మున్సిపాలిటీలోని 22 వార్డుల ఫలితాలుకాంగ్రెస్ పార్టీ 13 వార్డులలో గెలిచినవారు వీరే.వార్డు 4-పాత్లావత్ హుమ్లి,వార్డు 5-సంపతి కర్ణాకర్ రెడ్డి, వార్డు 6-పుట్ట రేణుక,వార్డు 7-బృంగి రత్నమాల,వార్డు 9--చిత్తారి ఎల్లమ్మ, వార్డు 10--షేక్ ఎజాస్,వార్డు 15 --కుడుముల అశ్వీత,వార్డు 16--పసుల లలిత,వార్డు 17--షాన్ వాజ్ ఖాన్,వార్డు 18 --నజియా బేగం, వార్డు 20--చిమ్ముల లలిత,వార్డు 21--మబ్బు రామరాజు,వార్డు 22--కొల్లూరి రాజేష్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ విజేతలు (మొత్తం:3)వార్డు 3-రాము,వార్డు 14-బావుండ్ల మంజుల,వార్డు 19-షాహిద్,బిజెపి పార్టీ విజేతలు (మొత్తం: 5)వార్డు 1-వరికుప్పల శ్రీరాములు,వార్డు 2-కేతావత్ రేణుక,వార్డు 11-రామకృష్ణ,వార్డు 12-గుర్రాల జ్యోతి,వార్డు 13-బోడ నరసింహా, 8వ వార్డులో స్వతంత్ర అభ్యర్థిగా గెలిచిన-కోడెల లలిత.కొల్లాపూర్ మున్సిపాలిటీ లోని 19 వార్డుల్లో గెలిచిన వారు వీరే 1 వ వార్డు పసుల సుజాత (కాంగ్రెస్)2 వ వార్డు ఉడుత జయలక్ష్మీ ( కాంగ్రెస్)3 వ వార్డు వెంకట రమణమ్మ ( బీ ఆర్ ఎస్) 4 వ వార్డు ఎండి. ఖాదర్ పాషా (కాంగ్రెస్) 5 వ వార్డు మేకల రమ్య కుమారి (కాంగ్రెస్) 6 వ వార్డు రెడ్డి జ్యోతి (కాంగ్రెస్) 7 వ వార్డు దండుగుల వెంకటమ్మ ( బీ ఆర్ ఎస్)8 వ వార్డు ఎండి.అన్వర్ (కాంగ్రెస్) 9 వ వార్డు షేక్ రహీం పాషా( కాంగ్రెస్) 10 వ వార్డు బొరెల్లి మహేష్ ( కాంగ్రెస్) 11 వ వార్డు స్వప్న శిల్ప (కాంగ్రెస్) 12 వ వార్డు ఇటుకల సాయిరాం యాదవ్ ( బీ ఆర్ ఎస్)3 వ వార్డు వంగా అనూష ( కాంగ్రెస్)4 వ వార్డు సిబ్బది నరసింహా రావు (కాంగ్రెస్)5 వ వార్డు నర్సింహ (కాంగ్రెస్) 16 వ వార్డు పెబ్బేటి శేఖర్ ( కాంగ్రెస్) 17 వ వార్డు కర్నె శివ (కాంగ్రెస్)18 వ వార్డు శ్రీదేవి గౌతం గౌడ్ ( కాంగ్రెస్)19 వ వార్డు కాటవోని లహరి ( కాంగ్రెస్) విజయం సాధించారు. మున్సిపాలిటీ ఎన్నికలలో విజయాలు సాధించారు మరి ఈ మూడు మునిసిపాలిటీ పీఠాన్ని ఎవరిని వరిస్తుందో వేచి చూడాలి.



# నేరేడుచర్ల మున్సిపాలిటీ కాంగ్రెస్ కైవసం నేరేడుచర్ల మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాలు

- నేరేడుచర్ల

మొత్తం వార్డులు: 15

పార్టీల వారీగా గెలుపు:-కాంగ్రెస్: 09 వార్డులు-బీఆర్ఎస్ (దీ=ా): 05 వార్డులు-జనసేన: 01 వార్డు

వార్డుల వారీగా గెలిచిన అభ్యర్థుల వివరాలు:-1వ వార్డు: గుగులోతు రవినాయక్ (బీఆర్ఎస్) - తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి ధరావత్ శంకర్ పై 146 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు.-2వ వార్డు: యారవ లక్ష్మి (కాంగ్రెస్) - బీఆర్ఎస్ అభ్యర్థి పోరెడ్డి పద్మపై 294 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.-3వ వార్డు: దొండపాటి అప్పిరెడ్డి (బీఆర్ఎస్) - కాంగ్రెస్ అభ్యర్థి బచ్చలకూరి ప్రకాష్ పై 100 ఓట్ల మెజారిటీతో గెలిచారు.-4వ వార్డు: కొణతం మంజుల (కాంగ్రెస్) - స్వతంత్ర అభ్యర్థి షేక్ రహీం అలీషా రహముద్దీన్ పై 72 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు.-5వ వార్డు: నన్నెపంగ శ్రీనివాస్ (కాంగ్రెస్) - బీఆర్ఎస్ అభ్యర్థి రేడపంగ నాగార్జున పై 212 ఓట్ల మెజారిటీతో గెలిచారు.-6వ వార్డు: నూకల సందీప్ కుమార్ రెడ్డి (కాంగ్రెస్) - బీఆర్ఎస్ అభ్యర్థి చిత్తలూరి సైదులు పై 189 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు.-7వ వార్డు: వాసా జ్యోతి (బీఆర్ఎస్) - కాంగ్రెస్ అభ్యర్థి చింతమళ్ళ కోటేశ్వరమ్మ పై 112 ఓట్ల మెజారిటీతో గెలిచారు.-8వ వార్డు: తాళ్ల లావణ్య (కాంగ్రెస్) - బీఆర్ఎస్ అభ్యర్థి దొండపాటి కాంతమ్మ పై 25 ఓట్ల మెజారిటీతో గెలిచారు.-9వ వార్డు: ఇంజమూరి శ్రీకాంత్ (కాంగ్రెస్) - బీఆర్ఎస్ అభ్యర్థి ఇంజమూరి రాములు పై 211 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు.-10వ వార్డు: ఇంజమూరి వెంకటమ్మ (బీఆర్ఎస్) - కాంగ్రెస్ అభ్యర్థి మచ్చ వాణి పై 10 ఓట్ల మెజారిటీతో గెలిచారు.-11వ వార్డు: మహ్మద్ షహీన్ (బీఆర్ఎస్) - కాంగ్రెస్ అభ్యర్థి షేక్ మొగలాబి పై 92 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు.-12వ వార్డు: అబ్దుల్ కలీం అహ్మద్(కాంగ్రెస్) - బీఆర్ఎస్ అభ్యర్థి తాళ్లూరి సాయిరాం పై 115 ఓట్ల మెజారిటీతో గెలిచారు.-13వ వార్డు: బొలిశెట్టి లక్ష్మయ్య (కాంగ్రెస్) - బీఆర్ఎస్ అభ్యర్థి గుర్రం మార్కండేయ పై 113 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు.-14వ వార్డు: ఆరూరి విజయలక్ష్మి (జనసేన) -కాంగ్రెస్ అభ్యర్థి వల్లంశెట్ల జ్యోతి పై 29 ఓట్ల మెజారిటీతో గెలిచారు.-15వ వార్డు: కొనతం వెంకటరెడ్డి (కాంగ్రెస్) - బీఆర్ఎస్ అభ్యర్థి నాగండ్ల శ్రీధర్ పై 205 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు



# మేటి చందాపురం గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ పార్వతి సమేత శంభు లింగేశ్వర స్వామి మహా జాతం

మేటి చందాపురం గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ పార్వతి సమేత శంభు లింగేశ్వర స్వామి మహా జాతర ఆధ్యాత్మిక మహోత్సవంగా భక్తుల హృదయాలను అలరించేందుకు సిద్ధమవుతోంది. గ్రామ చరిత్రలోనే అత్యంత వైభవంగా, అపూర్వ భక్తిశ్రద్ధలతో ఈ మూడు రోజుల మహా జాతర నిర్వహించబడనుంది. ఆలయ ప్రాంగణం భక్తుల జయుజయధ్వానాలతో మార్మోగుతూ, భక్తిరసంతో నిండిన ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించనుంది. బీఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగం గౌడ్ మాట్లాడుతూ, ఈ మహోత్సవం గ్రామానికి గర్వకారణమని, ప్రాంతీయ ప్రజల ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. స్వామివారి కృపతో గ్రామం అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందని, ఈ జాతర ఆధ్యాత్మిక ఉత్సవమే కాకుండా సామూహిక సౌభ్రాతృత్వానికి నిదర్శనమని తెలిపారు.

జాతర వైభవం ఇలా కొనసాగనుంది:

– ఫిబ్రవరి 14, శనివారం:గణపతి పూజతో ఘనంగా ప్రారంభమయ్యే కార్యక్రమాలు అఖండ దీపారాధన, నవగ్రహ మండపారాధన, రుద్రాభిషేకాలు, గ్రామదేవతలకు ప్రత్యేక అభిషేకాలు, సువిశాల వస్త్రాలం కరణలతో ఆధ్యాత్మిక కాంతిని విరజిమ్మనున్నాయి.– ఫిబ్రవరి 15, ఆదివారం: స్వామివారి కళ్యాణ మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించబడుతుంది. తలంబ్రాలు, మంగళ నీరాజనం, మంత్రపుష్పాలు, తీర్థప్రసాదాలు, విశాల అన్నదాన కార్యక్రమం భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని అందించనున్నాయి.– ఫిబ్రవరి 16, సోమవారం:రుద్రాభిషేకాలు, పూర్ణాహుతి, తీర్థప్రసాద వినియోగం, ఒడిబియ్యం, ఆశీర్వచనాలతో మహోత్సవాలు ఘనంగా ముగియనున్నాయి. ఈ మహా జాతర సందర్భంగా ఆలయం వెలుగులతోకళ కళలాడుతూ, భక్తుల రాకతో పుణ్యక్షేత్రంగా మారనుంది. కుటుంబ సమేతంగా పాల్గొని స్వామివారి కటాక్షాన్ని పొందాలని, జాతర విజయవంతానికి సహకరించాలని చెరుకు లింగం



గౌడ్ హృదయపూర్వకంగా విజ్ఞప్తి చేశారు. స్వామివారి ఆశీస్సులతో అందరికీ ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు కలగాలని ఆకాంక్షించారు.

# వికారాబాద్ మున్సిపల్ లో హస్తం హవా

## -17 కాంగ్రెస్, 11 టిఆర్ఎస్, బిజెపి 4, ఎంఐఎం 1, స్వతంత్ర 1.
## -17వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం అనన్య 1057 ఓట్ల మెజారిటీతో విజయం

వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 13 ( ప్రజాదర్బార్ ): వికారాబాద్ మున్సిపల్ లో హస్తం హవా కొనసాగింది. 34 వార్డులలో రెండు స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. కొత్తగడికి ఒకటవ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అనంత్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 15వ సాకేత్ నగర్ కు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాపగారి విజయ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాంగ్రెస్ పార్టీ 17 స్థానాలు, బిఆర్ఎస్ పార్టీ 11 స్థానాలు, బిజెపి 4 స్థానాలు, ఎంఐఎం పార్టీ అభ్యర్థి సయ్యద్ షబ్బీర్ హుస్సేన్ ఒక స్థానం, స్వతంత్ర అభ్యర్థి మున్నూర్ పుష్పలత శ్రీకాంత్ విజయకేతనం ఎగురవేశారు. 15వ వార్డుకు చెందిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాపగారి విజయ్ కుమార్, స్వతంత్ర అభ్యర్థి మున్నూర్ పుష్పలత శ్రీకాంత్ లు హస్తం గూటికి చేరారు. వీరిద్దరి చేరికతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల సంఖ్య 19కి చేరింది. కాంగ్రెస్ పార్టీ స్వయంగా గెలిచిన వార్డులు 1, 2, 7, 10, 22, 25, 31, 11, 17, 20, 23, 29, 32, 18, 21, 27, 30. 15వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి హస్తం గూటికి చేరారు. స్వతంత్ర అభ్యర్థి మున్నూర్ పుష్పలత శ్రీకాంత్ కూడా హస్తం గూటికి చేరారు. బిఆర్ఎస్ పార్టీ గెలిచిన వార్డులను 13, 19, 3, 8, 14, 26, 34, 6, 9, 12. బిజెపి గెలుపొందిన వార్డులు 28, 33, 5, 24. ఎంఐఎం పార్టీ 4వ వార్డులో గెలుపొందారు. 16వ వార్డులో స్వతంత్ర అభ్యర్థి మున్నూర్ పుష్పలత శ్రీకాంత్ గెలుపొందారు.




# బేతవోలులో ఘనంగా కనకదుర్గమ్మ జాతర ప్రారంభం..

ఫిబ్రవరి 13: (ప్రజా దర్బార్) చిలుకూరు మండలంలోని బేతవోలు గ్రామంలో కనకదుర్గమ్మ జాతర, శివరాత్రి పండుగ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ స్థాయి ఒంగోలు జాతి వృషభరాజుల బండలాగుట ప్రదర్శనను శుక్రవారం కోదాడ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎడ్ల పందేలను శాంతి యుతంగా జరుపుకోవాలని సూచించారు. మొదటి రోజు పాలపళ్ల ఎడ్ల పందేలు జరిగినాయి. రెండో, మూడో రోజులు శనివారం, ఆదివారం నాలుగు పళ్ల ఎండ్ల విభాగం, ఆరు పళ్ల ఎండ్ల విభాగం, ఆదివారం న్యూ కెటగిరి ఎడ్ల పందేలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. జాతీయ స్థాయి ఎండ్ల పందేలలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వట్టికూటి నాగయ్య, ఉప సర్పంచ్ ఏడు కొండలు, మాజీ ఎంపీపీ, మాజీ జెడ్పీటీసీలు, మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపీటీసీలు, కాంగ్రెస్ నాయకులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# రైతులు,కూలీలకు భద్రతా చర్యలపై శిక్షణ



ముత్తారం,ఫిబ్రవరి13(ప్రజాదర్బార్) మండలంలోని కేశనపల్లి గ్రామంలో ఆర్ఎ ప్రాజెక్టు ఆధ్వర్యంలో శుక్రవారం రైతులు,కూలీలకు భద్రతా చర్యలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ ఏ ప్రాజెక్టు ఫీల్డ్ ఆఫీసర్ ఎస్.రాజశేఖర్ మాట్లాడుతూ కూలీల ఆరోగ్యం భద్రత అత్యంత ముఖ్యమని తెలిపారు. రైతులు తమ వద్ద పనిచేస్తున్న కూలీల వివరాలు,జీతభత్యాలను సక్రమంగా నమోదు చేసుకోవాలని సూచించారు. అలాగే రైతులు మరియు కూలీలు తప్పనిసరిగా వ్యక్తిగత భద్రతా పరికరాలు ధరించాలని,ఫస్ట్ ఎయిడ్ కిట్ను ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. పురుగుమందుల ఖాళీ డబ్బాలను విచ్ఛిన్నం చేసి సురక్షితంగా నిర్వహించాలన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం కలుగుతుందని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పెగడ తిరుమల--కుమార్,ఉప సర్పంచ్ సింగనవేన సదయ్య,గ్రామ రైతులు,కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# వల్లాపురంలో ప్రకృతి వ్యవసాయం పై అవగాహన ర్యాలీ.

నడిగూడెం ప్రజా దర్బార్ న్యూస్;నడిగూడెం మండలం వల్లాపురం లో నడిగూడెం కు చెందిన కిసాన్ సేవా రత్న, ప్రకృతి వ్యవసాయ ప్రచారకర్త డాక్టర్ మొలుగూరి గోపయ్య (గోపి ) ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయం పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయం–మనందరి బాధ్యత, నేల ఆరోగ్యమే పంట ఆరోగ్యం, పంట ఆరోగ్యమే మన ఆరోగ్యం, జీవామృతం నేలకు అమృతం, ఆవు మూత్రం పేడతో తెగుళ్ల నివారణ, లాంటి నినాదాలతో గ్రామంలోని వీధుల్లో తిరుగుతూ వినూత్నంగా ప్రచారం చేశారు. అనంతరం వచ్చే వానాకాలం నుండి ఒక అర ఎకరంలో ప్రకృతి వ్యవసాయం చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ సర్పంచ్ కేశగాని సరిత, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వనం సత్యనారాయణ, రైతులు బజ్జూరి వీరారెడ్డి, బజ్జూరి అచ్చిరెడ్డి, ఉపాధ్యాయులు శ్రీకరుణలత, మధుసూదన్ రెడ్డి, నాగరాజు, శ్రీలక్ష్మి, సుబ్బారావు, శంకర్, రాజశేఖర్, అంగన్వాడీ కార్యకర్తలు గోవిందమ్మ, మైభూబీ, ఆశ కార్యకర్తలు ప్రమీల, నసీమ, సుశీల, విద్యార్థులు పాల్గొన్నారు.



# సిరిసిల్ల కేటీఆర్ పట్టం
# మున్సిపల్ పై ఎగిరిన గులాబీ జెండా

## 39లో 27 వార్డులు కైవసం...ఫలించిన కేటీఆర్ వ్యూహం-కాంగ్రెస్ 6, బీజేపీ 5 స్థానాలకే పరిమితం





ప్రజాదర్బార్ రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి: "సిరిసిల్ల గడ్డ కేటీఆర్ అడ్డ" అన్న వాదం మరోసారి మార్మోగింది. సిరిసిల్ల మున్సిపాలిటీపై గులాబీ జెండా ఎగిరింది.సిరిసిల్లా ప్రజలు మరోసారి కారు గుర్తుకే మద్దతు తెలుపుతూ భారత రాష్ట్ర సమితికి స్పష్టమైన ఆధిక్యాన్ని అందించారు. మొత్తం 39 వార్డులకు గాను 27 వార్డులను బీ ర్ స్ కైవసం చేసుకుని ప్రభంజనం సృష్టించింది. ఫలితాలు వెల్లడైన వెంటనే పట్టణంలో గులాబీ శ్రేణులు సంబరాల్లో మునిగిపోయారు. అధికార పార్టీ కాంగ్రెస్ కి 6, బీజేపీ కి 5 స్థానాలు పరిమితం కాగా ఒక్క స్వతంత్ర అభ్యర్థి గెలుపొందారు. ఎలాగైనా మున్సిపల్ కుర్చీ దక్కించుకోవాలన్న లక్ష్యంతో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ నైపుణ్యముతో సూటిగా అమలు చేయడం ఈ విజయానికి కీలకమైందని రాజకీయ వర్గాల విశ్లేషించుకుంటున్నాయి . వార్డు వారీ సమీకరణాలు, అసంతృప్తులను చక్కదిద్దడం, స్థానిక నాయకత్వానికి ప్రాధాన్యం ఇవ్వడం, ప్రత్యర్థుల బలహీనతలను సరిగ్గా అంచనా వేయడం ఇవి అన్నీ కలిసి గులాబీ పార్టీకే అనుకూలత తీసుకువచ్చింది. దాంతోపాటు కేటీఆర్ సిరిసిల్లలో మూడుసార్లు పర్యటించడం రెండు రాత్రులు ఇక్కడే ఉండి ప్రచారం నిర్వహించడం ఈ మున్సిపల్ ఎన్నికల్లో కీలకంగా మారింది. అధికారంలో ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ కేవలం 6 వార్డుల్లో మాత్రమే గెలుపొందడం శోచనీయం. పట్టణస్థాయిలో ప్రజాభిప్రాయాన్ని తమవైపు తిప్పుకోవడంలో కాంగ్రెస్ విఫలమైందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అధికార పార్టీగా ఉన్నప్పటికీ బలమైన ప్రత్యామ్నాయం చూపించలేకపోయిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. దానికి తోడు కాంగ్రెస్ పార్టీలో ఉన్న వర్గ వివాదాలు, ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత బిఆర్ఎస్ పార్టీకి కలిసొచ్చాయన్న చర్చ ప్రజల్లో కొనసాగుతోంది. గతంతో పోల్చుకుంటే బిజెపికి మెరుగైన స్థానాలే వచ్చాయి. బీజేపీ 5 వార్డుల్లో గెలుపొందగా, 10వ వార్డులో స్వతంత్ర అభ్యర్థి బొలగం వైష్ణవి నాగరాజు విజయం సాధించారు. బల్దియాపై పూర్తి పట్టు మాత్రం బీఆర్ఎస్‌కే దక్కింది. అయితే 16వ వార్డులో తోబుట్టువులు చెల్లెలు గుజ్జ తారపై బిఆర్ఎస్ అభ్యర్థి గుండ్ల శ్రీనివాస్ గెలుపొందారు. 2 మరియు 14 వార్డులలో బిజెపి నుండి పోటీ చేసిన అన్నా, చెల్లెల్లు దుమాల శ్రీకాంత్, పోకల భవాని ఓటమిపాలయ్యారు. అలాగే 26,మరియు 24 వార్డులలో బిజెపి నుంచి పోటీ చేసిన భార్యాభర్తలు గుంటుక కోటేశ్వర్, మంజుల ఓటమిపాలవడం విశేషం. 19.వ వార్డు రెండు పర్యాలు దీటీం కాన్సిలర్ గా గెలుపొందిన అన్నారపు శ్రీనివాస్ ఈసారి వార్డు ప్రత్యర్థి బొద్దుల శ్రీనివాస్ కాంగ్రెస్ కైవసం చేసుకున్నాడు. 27 వార్డుల ఆధిక్యంతో చైర్‌పర్సన్ పదవి కూడా బీఆర్ఎస్ ఖాతాలోకి వెళ్ళింది. సిరిసిల్ల పట్టణ రాజకీయాల్లో మరోసారి గులాబీ హవా కొనసాగుతోందని ఫలితాలు స్పష్టం చేశాయి. మొత్తానికి, "సిరిసిల్ల గడ్డ కేటీఆర్ అడ్డ" అన్న నినాదం ఈ ఎన్నికల ఫలితాలతో మరోసారి రుజువైందని పార్టీ శ్రేణులు పేర్కొంటున్నాయి. ఈ క్రమంలో చైర్మన్ పీఠం ఎవరిని వరిస్తుందన్న ఉత్కంఠ సిరిసిల్లలో నెలకొంది.



# చేవెళ్ల మున్సిపాలిటీ కాంగ్రెస్ కైవసం
## 11 వార్డుల్లో విజయం... బీఆర్ఎస్ 4, బీజేపీ 3...

చేవెళ్ల,ఫిబ్రవరి 13(ప్రజాదర్బార్): రంగారెడ్డి జిల్లాలోని చేవెళ్ల మున్సిపాలిటీపై కాంగ్రెస్ పార్టీ ఆధిపత్యం సాధించింది. మున్సిపాలిటీకి జరిగిన ద్వితీయ సాధారణ ఎన్నికల ఓట్ల లెక్కింపు పూర్తికాగా మొత్తం 18 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులు 11 చోట్ల గెలిచి స్పష్టమైన మెజారిటీ సాధించారు. బీఆర్ఎస్ నాలుగు వార్డుల్లో, బీజేపీ మూడు వార్డుల్లో విజయం సాధించాయి.వార్డు వారీగా ఫలితాలు వెల్లడించిన అనంతరం గెలిచిన అభ్యర్థులు, వారి అనుచరులు సంబరాలు జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఫలితాలు రావడంతో పార్టీ శ్రేణులు ఆనందం వ్యక్తం చేశాయి.వార్డు--1లో దుత్తా మల్లేశ్ (బీఆర్ఎస్), వార్డు--2లో దప్పు సువర్ణ (బీఆర్ఎస్), వార్డు--3లో కరికే మీనాక్షి (బీజేపీ), వార్డు--4లో బక్క రెడ్డి మాధవి (కాంగ్రెస్), వార్డు--5లో దేవులపల్లి శ్రీనివాస్ రెడ్డి (బీఆర్ఎస్), వార్డు--6లో సొలిపురం సుచిత (కాంగ్రెస్), వార్డు--7లో కుర్వ మంగమ్మ (బీఆర్ఎస్), వార్డు--8లో దవలగారి గోపాల్ రెడ్డి (కాంగ్రెస్), వార్డు--9లో తల్లపల్లి నర్సిమ్లు (కాంగ్రెస్), వార్డు--10లో పెద్దోళ్ల దయాకర్ (బీజేపీ), వార్డు--11లో పైన్ల మధుసూదన్ రెడ్డి (కాంగ్రెస్), వార్డు--12లో దేవర మనీషా (బీజేపీ), వార్డు--13లో కసుల రాములు గౌడ్ (కాంగ్రెస్), వార్డు--14లో మడ్డెల శ్రీనివాస్ (కాంగ్రెస్), వార్డు--15లో బండారి శైలజ (కాంగ్రెస్), వార్డు--16లో దేవరి సమత (కాంగ్రెస్), వార్డు--17లో ముదావత్ కృష్ణ నాయక్ (కాంగ్రెస్), వార్డు--18లో ఎం. కళ్యాణి (కాంగ్రెస్) విజయం సాధించారు.ఫలితాల అనంతరం మున్సిపల్ కార్యాలయం వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు. అధికారికంగా మున్సిపల్ కమిషనర్ ఫలితాలను ధృవీకరించారు. కొత్తగా ఎన్నికైన వార్డు సభ్యులతో త్వరలోనే చైర్మన్ ఎన్నిక జరగనుంది.



# నల్లగొండ కార్పొరేషన్ కాంగ్రెస్ దే

నల్లగొండ పిబ్రవరి 13 (ప్రజాదర్బార్)నల్లగొండ కార్పొరేషన్ లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మెజార్టీ స్థానాలను కైవసం చేసుకుని చైర్మన్ పీఠాన్ని చేజిక్కించుకునేందుకు మార్గం సుగమం చేసుకుంది. మున్సిపాలిటీగా ఉన్న నల్లగొండను ఇవ్వలే ప్రభుత్వం కార్పొరేషన్ గా ఏర్పాటు చేయడంతో 48 స్థానాలకు జరిగిన కార్పొరేటర్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ 27 స్థానాలు గెలుచుకుని చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకుంది. కాగా బిఆర్ఎస్ 09,బీజేపీ 04,ఫార్వర్డ్ బ్లాక్ 04, ఎంఐఎం 02, స్వతంత్రు లు 02 స్థానాలలో గెలుపొందారు. ఈ సందర్భంగా రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ నల్లగొండ కార్పొరేషన్ పై కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే కాకుండా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మున్సిపాల్టీల్లో సత్తా చాటామని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి పరంపర కొనసాగుతుందని మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్




పార్టీనీ ఆదరించిన రాష్ట్ర ప్రజలకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. రాజకీయాలకు అతీతంగా ప్రజా సమస్యల పరిష్కార ఎజెండాగా మా పాలన కొనసాగుతుందనీ ప్రజలు మాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టేలా ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తామన్నారు.

## చిట్యాల మున్సిపాలిటీలో హస్తం హవా



చిట్యాల ఫిబ్రవరి 13 (ప్రజాదర్బార్) చిట్యాల మున్సిపాలిటీలో జరిగిన ఎన్నికలలో అధికార కాంగ్రెస్ పార్టీ అఖండ విజయాన్ని నమోదు చేసింది. శుక్రవారం వెలువడిన ఎన్నికల ఫలితాల్లో మున్సిపాలిటీలో మొత్తం 12 వార్డులకు 9 కాంగ్రెస్,2 బిఆర్ఎస్,01 ఇండిపెండెంట్ లు విజయం సాధించారు. కాంగ్రెస్ పార్టీ నుండి 3వ వార్డు అభ్యర్థి గాలి యాదమ్మ లింగయ్య,4వ వార్డు కోనేటి ఎల్లయ్య,5వ వార్డు గుండెబోయిన శ్రీ లక్ష్మి సైదులు,6వ వార్డు జెరిపోతుల సత్యనారాయణ,7వ వార్డ్ దేశపాక లత రాజేష్,8వ వార్డు కుక్కల మోహన్,09వ వార్డు ఏర్పుల పరమేష్,11వ వార్డు మునగాల సందీపా రాంరెడ్డి,12వ వార్డు పందిరి గీత రమేష్ లు విజయం సాధించగా 1వ వార్డులో స్వతంత్ర్య అభ్యర్థి ట్రాన్స్ జెండర్ కావేరి అలియాస్ నాగిళ్ల సుధాకర్,2వ వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి షబానా,10వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నిమ్మనగోటి శ్రీనివాస్ లు విజయం సాధించారు. అధికార కాంగ్రెస్ పార్టీ తొమ్మిది స్థానంలో విజయం సాధించడంతో చైర్మన్ గా కాంగ్రెస్ అభ్యర్థి ప్రమాణ స్వీకారం చేయనున్నారు. మున్సిపల్ ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులకు ఈ సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలోని నాయకులు కార్యకర్తలు తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రశాంతంగా ముగిసిన కౌంటింగ్

యాదాద్రి భువనగిరి ప్రజాదర్బార్ ఫిబ్రవరి 13యాదాద్రి భువనగిరి జిల్లాలో మున్సిపల్ కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిసినట్లు జిల్లా కలెక్టర్ హనుమంతరావు తెలిపారు. కౌంటింగ్ విధుల్లో పాల్గొన్న సిబ్బంది క్రమశిక్షణతో,అంకితభావంతో పనిచేసి మొత్తం ప్రక్రియను సాఫీగా పూర్తి చేశారని కలెక్టర్ అభినందించారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించడం వలన కౌంటింగ్ విజయవంతమైందని వెల్లడించారు. ఈ సందర్భంగా కౌంటింగ్‌లో పాల్గొన్న సిబ్బంది, భద్రతా సిబ్బంది,సంబంధిత అధికారులందరికీ కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు.



# వికారాబాద్ జిల్లాలో కాంగ్రెస్ క్లీన్ స్వీప్

### - ఆర్ఎస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పారు- మెజార్టీ స్థానాలతో బల్దియాపై కాంగ్రెస్ జెండా - మాజీ ఎమ్మెల్యే కు నార్కోటిక్ టెస్టులు చేయాలి-డిసిసి అధ్యక్షులు ధారాసింగ్

తాండూర్ ఫిబ్రవరి 13 (ప్రజా దర్బార్) వికారాబాద్ జిల్లాలో వికారాబాద్ తాండూర్, పరిగి కొడంగల్ లలో కాంగ్రెస్ పార్టీ మెజార్టీ స్థానాలను సాధించి విజయ డంకా మోగించిందని అన్నారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మా ఎమ్మెల్యే మీడియా పాయింట్ వద్దకు వెల్లి మాట్లాడారని దానికి మాజీ ఎమ్మెల్యే ఆరోపణ చేయడం సరికాదని మాజీ ఎమ్మెల్యే రౌడీలా వ్యవహరించారని అన్నారు. గుండాలను వెంబడి తీసుకు వచ్చి హంగామా సృష్టించారని మా ఎమ్మెల్యే వెంబడి వచ్చిన వారికి మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి వెంబడి వచ్చిన వారికి పోలీస్ శాఖ వారు నార్కోటిక్ టెస్టులు చేయించాలని అన్నారు. ఎవరు డ్రగ్స్ గంజాయ్ వాడారో తెలుస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలను నచ్చి ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని అన్నారు. పోలీసుల అనుమతితోనే మీడియా పాయింట్ వద్దకు వెళ్లామని వారికి అనుమతి ఇస్తే వెళ్లకుండా హంగామా సృష్టించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్యే రౌడీ గుండాలా వివరించారని ఎమ్మెల్యే కారుకు అడ్డంగా వచ్చేందుకు ప్రయత్నించారని అన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ పెట్టిన బిక్ష వల్లే రోహిత్ రెడ్డి ఎమ్మెల్యే అయ్యారని దుయ్యబట్టారు. డాక్టర్ సంపత్ వల్లే బీఆర్ఎస్ కు ఆమాత్రం సీట్లు వచ్చాయని అన్నారు. డ్రగ్స్ తాగి ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. మెజార్టీ సీట్లను మేమే గెలిచామని మున్సిపల్ ఎన్నికలలో ప్రజలు టిఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెప్పారని రానున్న ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ ఇదే విజయమని భీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ రవి గౌడ్, మాజీ గ్రంథాలయ చైర్మన్ మురళి గౌడ్,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న పరిమల్, రాష్ట్ర నాయకులు కరణం పురుషోత్తమరావు, నాయకులు వడ్డే శ్రీనివాస్, పెద్దెముల్ మహిళా కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు శోభారాణి , మహిళా నాయకురాలు మాధవి, సుమిత్ర పాల్గొన్నారు.

